www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
మంగళవారం 6 - 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 229 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కర్ణుడి చావుకు వంద కారణాలు..

మా ఓటమికీ అలాంటి కారణాలే


మాజీ మంత్రి బొత్స సంచలన వ్యాఖ్యలు


5వ పేజీలో...

TV3 CHANNEL

సింహాచలం ఘటనపై కమిటీ నివేదిక సమర్పణ 5లో.

# రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం..!





- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- రంగు మారినా.. ధాన్యం కొనుగోలుకు సిద్ధం
- కామన్ టెస్టుతో నిరుద్యోగులకు ఉద్యోగం...
- వాట్సప్ గవర్నెన్స్‌పై ఏడు లక్షల అప్లికేషన్‌లు
- ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు వినూత్న కార్యక్రమం
- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి

**అమరావతి, మే 5 :** రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల్లో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని జిల్లాల కలెక్టర్‌లను అకాల వర్షాలపై రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారన్నారు. రంగు మారినా కూడా ధాన్యాన్ని కొనాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. విపత్తుల నిర్వహణ వర్షాలు.. పిడుగులకు సంబంధించి ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తోందన్నారు. ఇంకా మెరుగ్గా విపత్తుల నిర్వహణ శాఖ వాతావరణం వివరాలు ఇవ్వాలని

మిగతా 2లో..



## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల 2

ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీగా నష్టం

అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

## పంట దెబ్బతిన్న రైతులను తక్షణం ఆదుకోవాలి

తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

పిడుగుపాటు మృతులకు 25 లక్షల పరిహారం చెల్లించాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఎం కార్యదర్శి 2

## దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

వైసీపీ శ్రేణులకు వైఎస్ జగన్ సూచన 2

## రాయలసీమ గడ్డ... నా అడ్డా..!

మా జోలికి వస్తే ఊరుకునేది లేదు..

పలు అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ



**శ్రీసత్యసాయి జిల్లా, మే 5 :** రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి

మిగతా 2లో..

## వర్రా అరెస్ట్‌పై తప్పుడు అఫిడవిట్లు 5

పోలీసులకు హైకోర్టు అక్షింతలు



పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది.

## ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ రంగాల్లో యువతకు ఉపాధి



ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వం ఒప్పందం

ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి, మే 5 :** ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంఅని ఐటిశాఖ మంతరి లోకేశ్ అన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ ఇస్తుంది. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5 కోట్లు ఖర్చుచేయనుంది. మంగళగిరిలో రూ.15 కోట్లతో ఎలక్ట్రిక్ సెంటర్ ఏర్పాటుకు ష్నైడర్ అంగీకారం తెలిపింది. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలట్ ప్రాజెక్టు చేపట్టనుంది. మరోవైపు అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌తో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్‌ఫామ్ ద్వారా మూడేళ్లలో 4లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈమేరకు మంత్రి లోకేశ్ సమక్షంలో ఒరాకిల్, ఏపీఎస్-ఎస్‌డీసీ మధ్య ఎంవోయూ కుదిరింది.



## మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు

మే10 నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు

చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు

అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 5 :** మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి

మిగతా 2లో..

## సోషల్ మీడియా వేదికగా తమపై దుష్ప్రచారం



సీమరాజా, కిర్రాక్ ఆర్పీలపై పోలీసులకు ఫిర్యాదు

తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు వినతి

**గుంటూరు, మే 5 :** సోషల్ మీడియాలో తమపై అసత్య, అనుచిత పోస్టులు పెడుతున్న సీమరాజా, కిర్రాక్ ఆర్పీలపై గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు చేశారు. పోలీసులు తగిన చర్యలు తీసుకోకపోతే సుప్రీంకోర్టుకైనా వెళతామని అంబటి రాంబాబు

మిగతా 2లో..

## మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి



ఇరు దేశాలు సమస్యపై పరస్పరం చర్చించాలి

ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 5

## పీఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం

అధికారులను ఇలా కేసుల్లో ఇరికించడం సరికాదు

జగన్ తప్పుచేస్తే జగన్‌నే జైల్లో పెట్టాలి

ముంబై నటి జెత్వానీ కేసు అక్కడే తేల్చాలి


మీడియాతో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్



**రాజమండ్రి, మే 5 :** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై సీనియర్ రాజకీయ నేత, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు అరెస్టు చాలా పెద్ద తప్పు అని అభిప్రాయపడ్డారు.. రాజమండ్రిలో ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడ జైలుకు వెళ్లి పీఎస్ఆర్‌ను కలిసి వచ్చానని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పీఎస్ఆర్‌పై కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ముంబై నటి తనను రేప్ చేశారని ఫిర్యాదు ఇచ్చిందని, ముంబైలో ఆ కేసు పరిష్కారం


మిగతా 2లో..

## మహిళా ఉద్యోగులకు శుభవార్త!



ప్రసూతి సెలవులు 180కి పెంపు 2

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..



రోడ్లు కనెక్టివిటీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

రూ.3,900 కోట్ల విలువైన పనులు ప్రారంభం

నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు

ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

కాగజ్‌నరగ్ వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 5 :** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని.. అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగా ణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయ రహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమి కోసం, భుక్తి కోసం..

మిగతా 2లో..




## వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

టెస్టుల్లో ఆసీస్ దే పైచేయి! - ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు



అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో

మిగతా 2లో..

# రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం..!

(మొదటిపేజీ తరువాయి)

వివరాలు ఇవ్వాలని సీఎం సూచించారన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం తడవడంతో, పంటనష్టం జరుగుతుం దన్నారు. మంగళవారం నాటికి పూర్తి సమాచారం ఇవ్వమని సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రాణ, ఆస్తి నష్టానికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చార న్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించా లని, వడగాలులు, ఉరుముల, పిడుగుపాట్లు వంటి 30 సేవలు విపత్తు నివారణ శాఖ అందించాలని సీఎం సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లకు ఒక కామన్ టెస్ట్ పెట్టి పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం అవసరం అయితే ఒక ఏజెన్సీ సహాయంతో పరీక్ష నిర్వహణపై దృష్టి పెడుతుందని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కోసం పనిచేయడం, ముఖ్యమంత్రి మెప్పుకోసం పని చేయడం జరిగేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తి, సేవలు మెరుగుగా అందించటం ద్వారా ప్రజల సంతృప్తి అనే అంశంపై పనిచేస్తోందని వెల్లడించారు. వేలమంది లబ్దిదారుల అభిప్రాయం తీసుకున్నా మని.. ప్రజల్లో సంతృప్తి పెరుగుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసాపై ఎక్కువ పర్సెంటేజే పెరిగిందన్నారు. రెవిన్యూ, హౌసింగ్‌పై సీఎం రివ్యూ చేశారని... ఈ శాఖలపై కూడా ప్రజల సంతృప్తి శాతం పెరిగిందని చెప్పుకొచ్చారురు. వాట్సప్ గవర్నెన్స్‌పై ఏడు లక్షల అప్లికేషన్‌లు వచ్చాయన్నారు. ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చేం దుకు వినూత్న కార్యక్రమం ప్రభుత్వం చేస్తోంద ని తెలిపారు. రాబోయే పరిశ్రమలకు స్కిల్ ఉన్నవారిని గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. జాబ్ డేటా యాప్ తయారుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. స్కిల్ టెస్ట్ కోసం ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీ కేశినేని చిన్ని, కసిరెడ్డి వ్యవహారానికి సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ... ఎంపీ కేసినేని చిన్నికి , కసిరెడ్డి రాజ్‌కు వ్యాపార సంబంధాలు ఉంటే అవి ఇప్పటివి కాదేమో అని అభిప్రాయడ్డారు. వారి వ్యాపార సంబంధాలపై తనకు నాలెడ్జ్ లేదన్నారు. కేశినేని నాని, తను సోదరుడు ఎంపీ కేశినేని చిన్నిపై చేసిన ఆరోపణలు వాస్తవమైతే సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# రాయలసీమ గడ్డ... నా అడ్డా..

(మొదటిపేజీ తరువాయి)



బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారం లోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయడం.. హిందూపురం ప్రజలు మర్చి పోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులో దులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

# దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

**అమరావతి, మే 5 :** రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శిం చాలని స్పష్టం చేశారు. ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావా లని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రు లు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ పోలీస్ కమిషన ర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు తెలంగాణ తల్లి, సెక్రెటే రియట్ తోపాటు రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నా రు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవా లని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటి చెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తు న్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల



**విజయవాడ, మే 5 :** అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. సోమవారం ఆయన పెద్దాపురం మండలం జే తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించా రు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ , కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అకాల వర్షాలు ఏపీలోని పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి. ఈదురుగాలులతో మొదలైన వర్షం.. గంటన్నరపాటు బీభత్సం సృష్టించింది..ఆదివారం కురిసిన అకాల వర్షం.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంటలకు పట్టిన పూట పగిలినట్టయ్యింది. చేతికి వచ్చే పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా వానకు గురై రైతుల కలలను కరిగింపజేశాయి. మొక్కజొన్న, మామిడి, వరి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పంటలను ఎండబెట్టి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రైతుల ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కల్లంలో కాట వేసిన ధాన్యాన్ని అధికారులు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో, ఆ ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని మరోచోటికి తరలించే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కూలీల వ్యయాలు కూడా భారంగా మారాయి. ఇప్పటి వరకూ ఒక్క అధికారి కూడా వచ్చి మా పరిస్థితి చూడలేదు.. మా దయనీయం ఆయన పరిస్థితిని చూసి ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలి అని రైతులు వేడుకుంటున్నారు..వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానిక నేతలు అంటున్నారు. కళ్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల సూచించారు.

# పంట దెబ్బతిన్న రైతులను తక్షణం ఆదుకోవాలి

**విజయవాడ, మే 5 :** ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పంటనష్టం జరిగిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మామిడి రైతుల్ని ఆదుకోవాలని, ఈదురుగాలులతో కూలిపోయిన పేదల గుడిశలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, పిడుగుపాటుకు మరియు చెట్టుకూలి చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి సరైన పరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇలాంటి సందర్భాలలో రైతులకు ఉపయోగప డేలా పంటల బీమా పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించి అమలు చేయాలని కోరింది. నిన్న కురిసిన భారీ వర్షానికి రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాల్లో ధాన్యం, ఉద్యాన పంటలు భారీగా దెబ్బతిన్నాయని తెలిపింది. గోదావరి జిల్లాల్లో 50 వేల ఎకరాలు ధాన్యం నీటమునిగిందని, గుంటూరు జిల్లాలో వేలాది ఎకరాలు ధాన్యంతో పాటు–, మొక్కజొన్న, అరటి పసుపు పంట దెబ్బతిన్నట్లు– ప్రభుత్వమే ప్రాథమిక అంచనా వేసిందని పేర్కొంది. ఎన్‌టిఆర్, ఏలూరు, కడప, అన్నమయ్య జిల్లాలు చేతికొచ్చిన మామిడి పంట భారీ వర్షం, గాలులకు నేలకూలినట్లు– ప్రభుత్వ అధికారులే చెబుతున్నారని తెలిపింది. ఇది ప్రకృతి సృష్టించిన నష్టం అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా ఉందని పేర్కొంది. చేతికొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేసినా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించింది. (ఉదా: కాకినాడ జిల్లాల్లో 6 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ కొనుగోలు చేసింది కేవలం 4.40 లక్షల టన్నులు మాత్రమే. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి.) కాబట్టి ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.1 లక్ష, ఆహారపంటకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఈదురుగాలులతో కూలిపోయిన గుడిశలకు రూ.50వేలు చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు– తెలిపారు. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ– మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల– కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్‌ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు– కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా తమపై దుష్ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీమరాజా, కిర్రాక్ ఆర్పీ వంటి సోషల్ మీడియా ఖాతాలు వైఎ స్సార్‌సీపీ నాయకులపై, ప్రత్యేకించి అంబటి రాంబాబు, మాజీ మంత్రి రోజా, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిలపై అనుచిత, అవ మానకరమైన పోస్టులు, వీడియోలను ప్రచురి స్తున్నాయని అంబటి ఆరోపించారు. ఈ పోస్టు లు వ్యక్తిగత దూషణలతో పాటు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కండువా వేసుకుని ప్రేలాపనలు చేసే సీమరాజా, అలాగే కిర్రాక్ ఆర్పీ వంటి వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబటి హెచ్చ రించారు. గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేసిన అంబటి రాంబాబు, పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని డిమాండ్ చేశారు. 'మా ఫిర్యాదుపై చర్యలు తీసుకోకపోతే, మేం న్యాయం కోసం సుప్రీంకోర్టుకైనా వెళతాం. ఎవరూ చట్టం కంటే గొప్పవారు కాదు,' అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, గతంలో టీడీపీ నాయకులు, ముఖ్యంగా నారా లోకేశ్, వైఎస్ జగన్‌పై అనుచిత టీవట్లు చేసిన ప్పుడు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేద ని అంబటి ప్రశ్నించారు. అంబటి మీడియాతో మాట్లాడుతూ, సీమరాజా, కిర్రాక్ ఆర్పీలాంటి వ్యక్తులు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుని, అసత్య ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వారిని చట్టం ఖచ్చితంగా శిక్షిస్తుంది. వీరి భవిష్యత్తు ఏమిటో నాకు తెలుసని కిర్రాక్ ఆర్పీకి సూచ నప్రాయంగా హెచ్చరికలు జారీ చేశారు. పట్టా భిపురం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఈ ఫిర్యా దుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఫిర్యాదు ఆధారంగా సీమరాజా, కిర్రాక్ ఆర్పీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇంకా స్పష్టత రాలేదు.

# వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

(మొదటిపేజీ తరువాయి)

భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది.ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగిం చడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్టం చేసే అవకాశముంది.

## పీఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం

(మొదటిపేజీ తరువాయి)

కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం చూపుతుందని వ్యాఖ్యానించారు. తాను మరి కొంతకాలం జైల్లో ఉండడానికి సిద్ధంగా ఉన్నానని పీఎస్ఆర్ నాతో చెప్పారని అన్నారు. ఈ కేసుకు సంబంధించి ముంబైలో పూర్తి సమాచారాన్ని సేక రించి త్వరలో మరోసారి మీడియా ముందుకు వస్తానని ఉండవల్లి వెల్లడించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అవ్వగానే కక్ష సాధింపు చర్యలు వద్దని గతంలోనే చెప్పానన్నారు. జగన్ తప్పుచేస్తే జగన్‌ని జైలులో పెట్టా లని చెప్పారు. పోలీసులను జైల్లో పెట్టవద్దని అన్నారు. చాలా మంది ఐపీఎస్, ఐఏఎస్‌లు తనకు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. అందులో పీఎస్ఆర్ ఆంజ నేయులు ఒకరని.. ఆంజనేయులు జైలుకి వెళ్లినప్పుడు చూడటానికి వెళ్లానన్నారు. డీజీ స్థాయి అధికారిని జైల్లో పెట్టడం ఇదే తొలిసారని ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. పునర్విభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. పిటీషన్‌లో మార్పు చేసి ఏపీ పునర్విభ జన తప్పుఅని నిర్ధారించాలని మళ్లీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని తెలిపారు. 2014 ఫిబ్రవరి 18వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండానే ఏపీ విభజన చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం ఒక సీనియర్ న్యాయవాదిని ఏర్పాటు చేసి సుప్రీంకోర్టులో కేసు పాలో ఆప్ చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ కేసుకు ఒక ఆశాజ్యోతి అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే ఈ విషయంపై లేఖ రాశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు.

## మహిళా ఉద్యోగులకు శుభవార్త!

**అమరావతి, మే 5 :** మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివాహిత మహిళలకు ఇచ్చే మెటర్నిటీ లివ్ లను చంద్రబాబు సర్కార్ పొడగించింది. మెటర్ని టీ లివ్‌లను 120 నుంచి 180కి పెంచింది. అంతేకాదు ఇద్దరు పిల్లకు మాత్రమే లివ్‌లు వర్తింపు అనే నిబంధనను కూడా ప్రభు త్వం తొలగించింది. మెటర్నిటీ లివ్‌లను 180 రోజులకు పెంచు తూ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుకోగా.. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మహిళా ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళా ఉద్యోగుల సమస్యలపై ఫోకస్ పెడతామని ఎన్నికల సమయంలో నేతలు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకోగా.. తాజాగా మెటర్నిటీ– లివ్‌లను పొడగించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లివ్‌లు 120 రోజులు ఇస్తున్నారు. ఇక నుంచి కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇస్తున్న తరహాలోనే 180 రోజులు ఇవ్వనున్నారు. అంతేకాదు ఇక నుంచి ఎంతమంది పిల్లల్ని కన్నా.. మెటర్నిటీ లివ్‌లు మాత్రం యథావిథిగా వర్తింస్తాయి. మహిళా ఉద్యోగుల వృత్తి, వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

**ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** (Altum Credo Home Finance)
నమోదిత కార్యాలయం: అంతస్తు నం. 7, కల్పతారు ఇన్నినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణే 411005. మహారాష్ట్ర (భారతదేశం)

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) కింద, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3(1) తో చదవబడుతూ దిగువ సంతకందారు ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL) యొక్క అధీకృత అధికారి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3(1) తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(2) కింద డిమాండ్ నోటీసులు జారీ చేసి, రుణగ్రహీత(లు) (సదరు రుణగ్రహీత(లు)") వారికి జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరడమైనది. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి. పైన పేర్కొన్న దానికి సంబంధించి, ఈ నోటీసు ప్రచురించబడినప్పటి నుండి అరవై రోజులలోపు, దిగువ క్రింద సూచించబడిన మొత్తాలను, పైన పేర్కొన్న డిమాండ్ నోటీసు(ల)లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతో కలిపి, క్రింద పేర్కొన్న తేదీ(ల) నుండి చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు, పైన పేర్కొన్న రుణగ్రహీత(లు) అమలు చేసిన ఇతర పత్రాలు/వ్రాతపూర్వ సహా రుణ ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన మొత్తాన్ని ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)కి చెల్లించమని మరోసారి నోటీసు ఇవ్వడమైనది. రుణం యొక్క సరైన చెల్లింపుకు సెక్యూరిటీగా దిగువ అస్తులను సదరు రుణగ్రహీత(లు) వరుసగా ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)కి తనఖా పెట్టినారు.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు రుణ ఖాతా నెంబర్ |
|---|
| 1. ఎరుగు తారమ్మ (దరఖాస్తుదారు) 2. ఎరుగు మారుతి (సహ-దరఖాస్తుదారు) LAN No: S169204000018 |
| **డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదితో మొత్తం** |
| 10.04.2025 రూ. 5,25,651/- (రూపాయలు ఐదు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల యాభై ఒకటి మాత్రమే) ఎన్‌పిఎ తేదీ- 31.03.2025 |
| **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిర ఆస్తి)** |
| సూర్యాపేట్ జిల్లా, నూతనకల్ రెవెన్యూ మండలం, నూతనకల్ గ్రామపంచాయతీలో ఉన్న 195.00 చ.గ.లు = 163.04 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం ఇంటి స్థలము మరియు 185.07 చ.అ.ల ఎసిసి షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా మరియు 231.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో ఇంటి నెం. 3.99 (అస్సెస్‌మెంట్ నెం. 364) ప్రకారం ఆర్‌సిసి రూఫ్ నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కట్టేపల్లి దాసు ఇల్లు, పశ్చిమం: గ్రామపంచాయతీ సి.సి. రోడ్, ఉత్తరం: మారగాని చంద్రయ్య ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ సి సి రోడ్. |

సం/-
ప్రదేశం: తెలంగాణ — అధీకృత అధికారి
తేదీ: 06.05.2025 — ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)



**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
*(Formerly Fullerton India Credit Company Limited)*
కార్పొరేట్ ఆఫీస్: 10వ అంతస్తు, ఆఫీస్ నం. 101, 102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి- 400051.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద)**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద … SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ … 10.02.2025 … 06 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 37,11,791/- … 21432091146782 … 30 ఏప్రిల్, 2025 …

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 06.05.2025 — సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)



**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** (BAJAJ FINSERV)

రిజిస్టర్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబాయ్ పూణే రోడ్ ఆకుర్డి పూణే 411035 … ఇ-మెయిల్ ఐడి: yenduri.kumar@bajajfinserv.in మొబైల్ నెం. +91 7799468198.

SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. రాము వృక్ష (టైడర్) మరియు (ప్రొప్రైటర్) … 2. మల్లూరి సాంబశివ రెడ్డి … 3. మల్లూరి రాణి భవ్య సాంబశివ రెడ్డి … |
|---|---|
| రుణ ఖాతా నెంబర్ | PX38PBL3375491 |
| సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | నోటీసు తేదీ: 17.02.2024, డిమాండ్ మొత్తం రూ.20,95,072/- |
| బకాయి మొత్తం | 05.05.2025 నాటికి 26,96,678.02/- |
| సెక్యూర్డ్ ఆస్తి | … |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ.62,04,572/- |
| బయానా | రూ. 6,20,457.2/- |
| ఇ-వేలం తేదీ & సమయం | 23/05/25న ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 22/05/2025 |
| బిడ్ పెంపుదల మొత్తం రూ.లలో | రూ.25,000/- |
| ఆస్తి తనిఖీ తేదీ | 07/05/25 నుండి 22/05/25 వరకు పని దినాలలో ఉ. 10 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో. |

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూల్ చేసిన తేదిన వేలం ఏదేని కారణముచేత విఫలమైనచో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేసుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ ముందుకు సాగెదరు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices లింక్‌ను రెఫర్ చేయగలరు.
తేదీ: 05.05.2025 — బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రదేశం:- పూణే — అధీకృత అధికారి


## కాకతీయుల ఆలోచనకు అనుగుణంగానే

# కాళేశ్వరం ప్రాజెక్టు



- ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు కట్టిన కేసీఆర్
- తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్న సీఎం
- మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహదేవ్‌పూర్, (నినాదం):** అపార జలరాశులు ఉన్నతెలంగాణ నీటి కోసం పడుతున్న గోస విషయంలో కాకతీయులను ఆదర్శంగా తీసుకున్న కేసీఆర్ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, నీటిని ఒడిసిపట్టే కాకతీయుల ఆలోచనలకు అనుగుణంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనాచారీ అన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు – వాస్తవాలపై సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీచైర్పర్సన్లు జక్కు శ్రీహర్షిణి, దావ వసంత, సాగునీటి రంగ నిపుణుడు వీరమల్ల ప్రకాష్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఆనాడు సమైఖ్యాంధ్ర పాలనలో వలసవాదులు తెలంగాణాకు దక్కాల్సిన నీళ్ల వాటాను తరలించుకుపోయి అన్ని రకాలుగా అభివృద్ధి చెంది మనపైనే పెత్తనం చెలాయించారన్నారు. 1956 నుంచి 2014వరకు అనేక ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమస్యల కాసరంగా తయారైందని, ఈ క్రమంలో తెలంగాణ సాధనే సమస్యలకు పరిష్కారమని ఉద్యమనేత కేసీఆర్ ఆలోచన చేశారన్నారు. సమైఖ్యాంధ్ర పాలనలో నీళ్లు, నియామకాలు, నిధుల దోపిడి జరిగిందని, నీళ్ల సమస్యతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని గ్రహించిన కేసీఆర్ ఆ దిశగా అడుగులు వేశారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ముందుగా నీళ్ల ఉద్యమం మొదలు పెట్టారన్నారు. పదేండ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి ప్రయోజనాలు పొందామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలనే కుట్రలు చేస్తున్నారన్నారు. సాగునీటి రంగంలో అపురూపమైన ప్రగతిని చూసిన కాంగ్రెస్ ఆ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డాడని ప్రజలను నమ్మించే కుట్రలు చేశారని, అద్భుత ప్రాజెక్టును వక్రీకరించి అపోహలు సృష్టించే ప్రయత్నాలు చేశారన్నారు. ఆంద్ర ప్రదేశ్ ముఖ్యమంత్రికి తెలంగాణ ముఖ్యమంత్రి ఏజెంట్ అనే విషయం అందరికి తెలిసిందేనని, ఇద్దరి సీఎంల సమిష్టి ప్రయోజనాల కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను ఆంద్రకు తాకట్టు పెట్టి ప్రయోజనం పొందేందుకు కుట్రలు చేస్తున్నారన్నారని ఆయన ఆరోపించారు.

### అవకాశం దొరికిందని దుష్ప్రచారం చేస్తుండ్లు

**: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



పదహారు నెలల క్రితం వరకు కాళేశ్వరం అంటేనే కేసీఆర్ అని, కేసీఆర్ అంటేనే కాళేశ్వరం ప్రాజెక్టు అనే గొప్ప పేరు ఉన్న క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రాజెక్టు విషయంలో అవకాశం దొరికిందని అనేక దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవ విషయాలకు దూరంగా అవాస్తవాలను ప్రచారం చేయడం కోసం పనిగట్టుకుని కాంగ్రెస్ సర్కార్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, లక్ష కోట్లు దోచుకున్నారంటూ తేలిగ్గా మాట్లాడుతున్నారని ఆయన వాపోయారు. ఇలాంటి దుష్ప్రచారాలను తిప్పికొట్టేలా చర్చా వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు.

### బ్యారేజీలు కూలిపోవడం సీఎం ఆశయం

**: నీటిపారుదల రంగ నిపుణులు వి.ప్రకాశ్**



తెలంగాణ రాష్ట్రంలోని బ్యారే జీలు కూలిపోవాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆశయం, ఆలోచన, ఆచరణ అని నీటి పారుదల రంగ నిపుణులు వి.ప్రకాష్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బారాజ్ కుంగిపోవడంపై ఎవరికి అనుమానాలు లేకున్నా తనకు మాత్రం అనుమానం ఉందని, అధికారం కోసం ఏదైనా చేసే నైజం సీఎందీ అని ఆయన ఆరోపించారు. ఎన్నికలకు ముందే మేడిగడ్డ బరాజ్‌లో పియర్ కుంగిపోవాలా, అందుకు బారీ శబ్దం రావడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎన్‌డీ ఎస్‌ఏ బృందం వచ్చి పరిశీలన చేసి ఆనాడు ఏం చెప్పారో మళ్లీ 18నెలల తర్వాత అదే చెప్పారని, ఆనాడు ఈనాడు నిపుణులను పెట్టి కారణాలు అన్వేషించాలని నివేదికలో పేర్కొనడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలంగాణపై నీటి విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు.

### నమ్మినోళ్లను నట్టేట ముంచిన మంథని ఎమ్మెల్యే

**: పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే**



మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా మేలు చేస్తాడని నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు – వాస్తవాలపై చర్చాకార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్‌షాప్‌లను తొలగిస్తామని, నాలుగు వేల పించన్, మహిళలకు రూ.2500, కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాహకులు పరిహారం ఇప్పించేలా మానీఫెస్టో తయారు చేసి అమలు చేస్తామని ప్రజలను నమ్మించి వంచించాడన్నారు.

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

***రెవెన్యూ సదస్సులను...వినియోగించుకొని భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలి***
***- పాఠశాలలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష***


**పెద్దపల్లి,మే05(నినాదం):** రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఎలిగేడు మండల కేంద్రం లోని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న భూ భారతీ రెవెన్యూ సదస్సు, బుర్హాన్ మియాపేట గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు. భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను రెవెన్యూ సదస్సులలో అందించాలని, భూ భారతి చట్టం ప్రకారం ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఐకేపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధూళికట్ట ఐ.కె.పి, పి.ఎ.సి.ఎస్, బుర్హాన్ మియాపేట గ్రామంలో పి.ఎ. సి.ఎస్ మరియు ఐ.కె.పి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు. అనంతరం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసుకొని పనులు ప్రారంభించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల నిధులు విడుదల చేస్తుం దని కలెక్టర్ తెలిపారు. దూళికట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలె క్టర్ అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి ఆర్డీవో సురేష్, తహసిల్దార్ బషీరుద్దీన్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. రవికుమార్, ఎం.పి.డి.ఓ భాస్కర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో ప్రగతి పథంలో భారత్

**తెలంగాణకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదు: బండి సంజయ్**

**గోదావరిఖని: మే 5 (నినాదం న్యూస్) :** తుపాకి చేత పట్టిన మావోయిస్టులతో మాటల్లేవ్ అని పూర్తిస్థాయిలో దేశంలో మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తేల్చి చెప్పారు. ఈ మేరకు ఎన్టీపీసీ జ్యోతిభవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ పాల్గొని పలు అంశాలను వెల్లడించారు. మోడీ పాలనలో భారత్ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నది అని సంతోషం వ్యక్తం చేశారు. సుమారు 6,100 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో వివిధ రోడ్ల అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పనులు ప్రారంభించారని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదు అని, ఈ రాష్ట్ర అభివృద్ధి శ్రేయస్సు బిజెపి ద్వారానే ముడిపడి ఉందని అన్నారు. కులగణనతో బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని చెప్పారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి, సోమారపు లావణ్య, బల్మూరు వనిత, మండల అధ్యక్షుడు కోమల్ల మహేష్, హనుమంత్ గౌడ్ , కొమ్మల స్వామి, భూమయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




**HINDUJA HOUSING FINANCE LIMITED**
నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, తమిళనాడు.
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.coms

సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం |
|---|---|---|
| 1 | AP/KRM/JGTL/A000000538. 1. శ్రీ సామ రాజ్ కుమార్ 2. శ్రీమతి గంధే శ్రీ కావ్య - ఇం.నెం. 2-3-26, 0, కోరుట్ల, అర్బన్, కోరుట్ల, తెలంగాణ, భారతదేశం - 505326 మరియు ఇం.నెం. 1-1-420/1/1 సర్వే నెం. 351 హాజీపురా, తెలంగాణ, ఇండియా- 505326 | 25/04/2025 & 23/04/2025 నాటికి రూ. 29,57,952/- ఎన్‌పిఎ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ. 28,80,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లాపరిషత్ కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల అధికార పరిధి క్రింద జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ & మండలం, తాతమ్మ టెంపుల్ ఏరియా వద్ద ఉన్న సర్వే నెం. 351లోని (113.72 చ.మీ.లకు) సమానమైన 136.00 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాలో డోర్ నెం.1-1-420/1/1 గల ఆర్.సి.సి. గృహం యావదాస్తి. సరిహద్దులు: - సరిహద్దులు: - తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇద్రిస్ ఓపెన్ ప్లేస్, ఉత్తరం: 9 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మొహమ్మద్ యూనస్ & మొహమ్మద్ అల్ ఫహద్, ఇం.నెం.1-1-420/1/2 | |
| 2 | AP/KRM/PDPL/A000000096. 1. శ్రీ అర్రా ప్రశాంత్ 2. శ్రీ అర్రా రాజుబాయి - ఇం.నెం 2-112, చామన్‌పల్లె, కరీంనగర్, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505416 మరియు ప్లాట్ నెం 70, సర్వే నెం 19, రంగంపల్లి గ్రామం, పెద్దపల్లి మండలం, జిల్లా పెద్దపల్లి, … | 25/04/2025 & 23/04/2025 నాటికి రూ. 8,60,799/- ఎన్‌పిఎ తేదీ: 05.04.2025; రుణం మొత్తం: రూ. 9,00,000/- |

… (entries 3–12) …

సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) పరిధిలోని వరంగల్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమారం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.174లోని 300.00 చ.గ.లు లేదా 250.83 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. సి 5/2లో ఇం.నెం. 55-4-411 (పాత జి.పి.ఇం.నెం. 4-317/1) గల ఖాళీ ప్రదేశముతో ఇల్లు. సరిహద్దులు: తూర్పు: ఇ.మధుసూధన్ యొక్క ప్లాట్ నం. సి 5/1, పడమర: 20'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 35'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. సి 4.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
ప్రదేశం: తెలంగాణ, తేదీ: 06.05.2025 — సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున



**కెనరా బ్యాంక్** (केनरा बैंक) — భారత ప్రభుత్వ రంగ సంస్థ — సిండికేట్ Syndicate
ఇబ్రహీంబాగ్ బ్రాంచ్
ఇ-మెయిల్: cb13057@canarabank.com
ఫోన్: 040 24190296

**లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు**

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియుజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పలుమార్లు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరువబడును.

| క్ర.సం. | బ్రాంచ్‌పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెం. | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 24 | Rs.19117/- | వై. సుబ్బారావు- చిరునామా: ఇ.నెం. 6-96, బండ్లగూడ జాగీర్, ప్రశాంత్ నగర్-500086 |
| 2 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 30 | Rs.17110/- | కె. అశోక్ గౌడ్- చిరునామా: 2-22, హైదర్షాకోట్, రాజేంద్రనగర్-500030 |
| 3 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 32 | Rs.9440/- | మహమ్మద్ రహీముద్దీన్, చిరునామా: ప్లాట్ నెం. 57, రాధా నగర్ కాలనీ, హైదర్షాకోట్-500008 |
| 4 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 62 | Rs.32360/- | ఎల్. బీనా ఖాటూన్, చిరునామా: ఫ్లాట్ నెం. 204, తైబా రెసిడెన్సీ, పి అండ్ టి కాలనీ, 500086 |
| 5 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 81 | Rs.8706/- | జి. సత్యనంద రెడ్డి, ఇ.నెం. 3-153వి/204, సహారా ఎస్టేట్స్, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్-500031 |
| 6 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 95 | Rs.17110/- | M/S Sabasta Crop techy, చిరునామా: 403, ఖయ్యూమ్ అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం. 72, హైదర్షాకోట్, 500008 |
| 7 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 114 | Rs.17075/- | అబ్దుల్ జబ్బర్- చిరునామా: 7-34, హైదర్షాకోట్, రాజేంద్రనగర్, 500091 |
| 8 | హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ (13057) | 155 | Rs.58646/- | షమీమ్ సుల్తానా, చిరునామా: 7-1, భాగ్యనగర్ కాలనీ, హైదర్షాకోట్-500008. |

తేది: 05.05.2025, ప్రదేశము: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరాబ్యాంక్



**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | ముట సంధ్య, ముట నరేష్ & మేడి శ్రీలత/ MLAP0109002519/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505209, కరీంనగర్, పి.ఓ. గోదావరిఖని, మారేడుపాక, మసీద్ దగ్గర, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మండలంలో జనగాం రెవెన్యూ గ్రామం లొకాలిటీ, గోదావరిఖని, గాంధీనగర్, ఇ.నెం. 20-2-817 (పిటిఎ నెం. 1104044649). | 21-08-2024 & Rs.5,97,697/- | 03-05-2025 |

తేది: 06 మే, 2025 / ప్రదేశము: కరీంనగర్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

### సమగ్ర పంటల బీమాపై

# ఆలోచన చేయండి !

సంపాదకీయం

అకాల వర్షాలు మరోమారు తెలుగు రాష్ట్రాల రైతులను దెబ్బతీసాయి. పంటచేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బతినడంతో పంటలు నేలకొరిగాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక..అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఏలా ఇది జరుగుతున్న తంతే. వరి, బొప్పాయి, మామిడి, మక్కజొన్న తదితర పంటలు ఇలా దెబ్బతింటున్నాయి. అన్నదాతల పంటలసాగు జూదంలా మారింది. పంటలు దండిగా పండితే మద్దతు ధరలు ఇవ్వరు. పంటలు చేతికొస్తాయనుకుంటే వడగళ్లకు నేలరాలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నష్ట పరిహారం కూడా ప్రహసనంగా మారింది. అధికారులు రావాలి..అంచనాలు వేయాలి...తరవాత అరకొ సాయం అందుతుంది. కొందరికి అదికూడా అందదు. ఇంతటి దౌర్భాగ్యంలో రైతులు ఉన్నా..ఊరడించే పాలకులు సకాలంలో సాయం చేసే చర్యలు తీసుకోరు. నిజానికి సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ప్రీమియం ప్రభుత్వాలే కట్టుకుంటే..రైతులకు పంటనష్టపోయినప్పుడు నూటికనూరు శాతం నష్ట పరిహారం వచ్చేలా చేయాలి. అప్పుడు అన్నదాత నిశ్చితంగా పంటలు సాగుచేస్తారు. సమగ్ర పంటల బీమాతో రైతులను ఆదుకునేలా ప్రణాళికలను అత్యవసరంగా సిద్దం చేయాల్సి ఉంది. మనిషికి, పశువులకు, వాహనాలకు, ఇళ్లకు బీమా చేస్తున్న పద్దతిలోనే పంటల బీమాకు కూడా ప్రణాళిక చేయాల్సి ఉంది. ఇకపోతే ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహిం చడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్ట పోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్దిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించి నప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్

బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఎప్పుడు ఎలా చెల్లించాలో గ్రామాల వారిగా వ్యవసాయాధికారులు దండోరా వేసి రైతుల దృష్టికి తీసుకుని రావాలి. బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది సీజన్‌కు ముందే కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్క జొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు కూడా బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి,పత్తి,శనగ తదితర రైతులు నష్టం సంభవించి నప్పుడు ఏ విధంగా పరిహారం పొందవచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామిక వేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అప్పుడే దేశంలో రైతులకు భరోసా దక్కుతుంది. దీనిని అత్యవసర విషయంగా గుర్తించి రాష్ట్రాలు కూడా ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్రంతో చర్చిస్తే మంచిది.

# కౌలు రైతుల వరం అన్నదాత సుఖీభవ పథకం

**విధివిధానాలతో పాటు..**
**అర్హుల గుర్తింపు ప్రక్రియ**
**ఈనెలలోనే ప్రారంభించేలా**
**ప్రభుత్వం కసరత్తు**

**అమరావతి, (నినాదం):** అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఎపి లోని కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే ఈ పథకం ప్రకటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం. దీనికింద ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా అందించాలని నిర్ణయించింది.

ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో పిఎం కిసాన్ పథకం కింద వచ్చే పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. పూర్తి వివరాలు సేకరించిన తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సిద్దగా ఉన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్దిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్దిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో



సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. ప్రస్తుత, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు వంటి రాజ్యాంగ బద్ద పదవులను నిర్వహిస్తున్నవారు, నిర్వహించినవారు అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, శాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో, స్థానిక సంస్థలలో శాశ్వత ఉద్యోగంగా పని చేస్తున్నవారు కూడా ఈ పథకం కింద సాయం పొందడానికి అనర్హులు. అలాగే నెలకు రూ.10 వేలు లేదా అంతకన్నా ఎక్కువ పెన్షన్ తీసుకునే వారికి కూడా పథకం వర్తించదు. అయితే, మల్టీటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్-డి ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉంది. వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు-, ఆర్కిటెక్టులు, అలాగే ఇతర నమోదిత వృత్తి నిపుణులకూ ఈ పథకం వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ప్రధానంగా కౌలు రైతులకు మేలు చేసేలా దీనిని రూపొందించారు.

## రాజీవ్ యువ వికాసం కింద లబ్ధిదారుల ఎంపిక

### కసరత్తు మొదలు పెట్టిన ప్రభుత్వం
### సివిల్ స్కోరు ఆధారంగా లబ్ధిదారుల గుర్తింపు

**హైదరాబాద్, (నినాదం):** రాజీవ్ యువవికాసం కింద అందించే రుణాలను జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఈ నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను అంటే అర్హుల జాబితాను సిద్దం చేస్తున్నారు. మొదటి విడతలో సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ బాగుండాలి. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో రుణం పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రుణాల దరఖాస్తులకు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి దరఖాస్తుకు రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను




ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీ-ల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు.

### ఎండల తీవ్రతతో తగ్గిన

## కూరగాయల సాగు

### కూరగాయల ధరల్లో పెరుగుదల



**హైదరాబాద్, (నినాదం):** మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమం టున్నాయి. దీనికితోడు దిగుబడులు కూడా తగ్గాయి. పంటల దిగు బడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటు తున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.60కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగా యలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.

## దీర్ఘ కాలిక పార్లమెంటేరియన్ అజిత్ సింగ్

### చౌదరి అజిత్ సింగ్ వర్ధంతి



మాజీ ప్రధాన మంత్రి చరణ్ సింగ్ రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సీనియర్ రాజకీయ నాయకుడు చౌదరి అజిత్ సింగ్. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ భాగంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అయిన రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకులు. పలుమార్లు కేంద్రమంత్రి.

అజింత్ ఉన్నత చదువులు చదువుకున్నారు. ఐఐటీ ఖరగ్‌పూర్, చికాగోలోని ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో విద్యను అభ్యసించారు. , జాట్ ఆధిపత్య పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో ఆర్ఎల్‌డి సంబంధిత శక్తివంతమైన నేతగా ఎదిగారు.
రాజకీయాల్లోకి వచ్చే ముందు అజిత్ సింగ్ అమెరికాలో కంప్యూటర్ పరిశ్రమలో 15 సంవత్సరాలు పనిచేశారు. ఆ తర్వాత తండ్రి అడుగు జాడల్లో రాజకీయాల్లోకి వచ్చారు. అజిత్ సింగ్ 1986 లో తన తండ్రి, మాజీ ప్రధాని చరణ్ సింగ్ అనారోగ్యానికి గురైన తరువాత తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1987 మరియు 88 లో ఆయన లోక్‌దళ్(ఏ) మరియు జనతా పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. అజిత్ సింగ్ భాగ్‌పట్ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందారు. 1989 లో ఆయన తొలిసారిగా కేంద్ర కేబినెట్ మంత్రివర్గంలో చేరారు. దీంతోపాటు 1995, 2001 మరియు 2011 లోనూ ఆయన కేంద్ర మంత్రిగా సేవలందించారు.

కాంగ్రెస్, బీజేపీలో పొత్తుపెట్టుకొని ఏదో విధంగా కేంద్రంలో పలు మార్లు కేంద్రమంత్రిగా అజిత్ సింగ్ పనిచేశారు. మొదట వీపీ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా సేవలందించారు. ఆ తర్వాత పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆహార శాఖ మంత్రిగా పనిచేశారు. 1996లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి.. ఆర్ఎల్డీ పార్టీని స్థాపించారు. అనంతరం ఎన్డీయేలో చేరారు. 2001లో వాజ్‌పేయీ ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశారు. 2003 మేలో ఎన్డీయే నుంచి బయటకు వచ్చి.. మళ్లీ కాంగ్రెస్‌తో జతకట్టారు.

రాష్ట్రీయ లోక్‌దళ్ (%=ాణ%) పార్టీ అధినేత చౌధరి అజిత్ సింగ్ కరోనాతో మరణించారు. 82 ఏళ్ల అజిత్ సింగ్ ఏప్రిల్ 22న కరోనా బారినపడ్డారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో వైద్యుల సలహా మేరకు గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతన్న క్రమంలో ఊపరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ పెరిగి పోయింది. పరిస్థితి విషమించడంతో అజిత్ సింగ్ 6 మే, 2021, గురువారం ఉదయం 8.20 గంటలకు కన్నుమూశారు.

ఆయన కుమారుడు జయంత్ చౌదరి... తాత చరణ్ సింగ్, తండ్రి అజిత్ సింగ్ ల రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని , ఉత్తర ప్రదేశ్ లోని మధుర నుండి 15 వ లోక్ సభకు ఎన్నికైనారు. 2014లో ప్రముఖ నటి హేమామాలిని చేతిలో పరాజయం పాలయ్యారు. రాష్ట్రీయ లోక్‌దళ్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. రైతు సమస్యలపై పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## మంచివారితోనే స్నేహం మంచిది !

**(ఆధ్యాత్మిక చింతన )**

**తిరుమల, (నినాదం):** మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలి కేలా చేస్తుంది. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని పెంచు తుంది. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది. కల్మషాలను పోగొడు తుంది. మనసును నిర్మలంగా ఉంచుతుంది. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుంది. మనోవికా సాన్ని కలిగి స్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవిం చేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. హద్దుల్లేవు. గోడలు, పై కప్పు, తలు పులు, తాళా లు... ఏమీ లేవు. స్వేచ్ఛగా, ఎప్పటికీ రెక్కలు తెగని పక్షిలా దిగంతా లకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం. అయితే అది అపురూ పమైనదే గానీ ఎవరికీ అందుబా టులోకి రానిది మాత్రం కాదు.దాన్ని అందరూ అను భవిం చవచ్చు. అనుభూతిం చవ చ్చు. అదే దాని ప్రత్యేకత. నిజా నికి ఈ లోకం ఇంత సజావుగా నడుస్తోం దంటే దానికి కారణం, మూ లం... ప్రేమే. ప్రేమ... భగవం తుడి ప్రతిరూపమే. ఆయన కల్యాణ గుణమేఇంత అద్భుతమైన ప్రేమను నిత్యజీవితంలో అనుభవి స్తున్న లోకం ఎంతో ఆనందంలో ఓలలాడాలి కదా.. మరి ఈదుః ఖం ఏమిటి, ఈ విషాదం ఏమి టి? మనుషుల్లోని స్వార్థం, మూర్ఖ త్వం, దురాశ.. ఈదుర్గుణాలవల్ల వంచనకు గురవు తున్నామన్న సత్యం అమాయకులమైన మనకర్థం కాదు. అర్థమయ్యేసరికి మన జీవితమే ముగిసిపోతుంది.

# సినీ సరస్వతీ ప్రియ పుత్రుడు... పింగళి నాగేంద్రుడు


### పింగళి నాగేంద్రరావు వర్ధంతి

పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత.
తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసారు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళ భాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం.

పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించారు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ.

పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నారు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరారు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయారు.

కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించారు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించారు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించారు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి.



1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించారు.
పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే.
ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టారు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం..


1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారణీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు.. 1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చారు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టారు పింగళి. 'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల....**
**9440595494**

# రాయలసీమ గడ్డ.. నా అడ్డా

- మా జోలికి వస్తే ఊరుకునేది లేదు
- పలు అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ

**శ్రీ సత్యసాయి జిల్లా, మే5(నినాదం న్యూస్):** రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో





అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు- చేయడం.. హిందూపురం ప్రజలు మర్చి పోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రకమాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులోడులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీ-డీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

## కాకాణి మైనింగ్ దోపిడీ.. అందరికీ తెలుసు


- అక్రమాలు చేయకుంటే ఎందుకు పరారయ్యారు
- ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శలు



**నెల్లూరు, మే5(నినాదం న్యూస్):** వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్ దోపిడీలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాత్ర గురించి అందరికీ తెలుసు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శించారు. అక్రమాలు చేయనప్పుడు ఎందుకు పరారయ్యారని, బయటకు వచ్చి తాను నిజాయితీ పరుడునని చెప్పుకోవచ్చు కదా? అని అన్నారు. కేసులకు భయపడే కాకాణి పరారయ్యారని ఎద్దేవా చేశారు. అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కూడా త్వరలో అరెస్ట్ కాబోతున్నాడని ఎమ్మెల్సీ బీదా తెలిపారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పటి వరకూ ఎక్కడ ఉన్నారో తెలియదు. ఇప్పుడు బయటకు వచ్చి మాజీ మంత్రి కాకాణి పైన కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్ దోపిడీ అందులో కాకాణి పాత్ర గురించి అందరికీ తెలుసు. అక్రమ మైనింగ్ వ్యతిరేకంగా సోమిరెడ్డి నిరసన దీక్ష చేపడితే ఆయనపై హిజ్రాలతో దాడి చేసిన ప్రయత్నాలు అందరికీ తెలుసు. వీడియో సాక్ష్యాలు కూడా ఉన్నాయి. రుస్తుం మైన్స్ లో కాకాణి అక్రమ తవ్వకాలు చేయించారు. అక్రమాలు చేయనప్పుడు ఎందుకు పరారయ్యారు. బయటకు వచ్చి తాను నిజాయితీపరుడునని చెప్పుకోవచ్చు కదా. కేసులకు భయపడే కాకాణి పరారయ్యారు' అని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర అన్నారు. ఎంపీ వేమిరెడ్డి రాజకీయాల్లోకి రాకముందు నుంచే ఆయనకు అధికారికంగా మైన్స్ ఉన్నాయి. గూడూరు సైదాపురం ప్రాంతాల్లో మాజీ మంత్రి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కూడా అక్రమ మైనింగ్ జరిగింది. అక్రమ మైనింగ్ కేసులో తొందరలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కూడా అరెస్ట్ కాబోతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ండటంతో మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పుడు బయటకు వచ్చి కూటమి ప్రభుత్వంపై మీద విమర్శలు చేస్తున్నారు' అని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ఫైర్ అయ్యారు.

## పెన్షన్ల పంపిణీలో అన్ని జాగ్రత్తలు

- మంత్రి పార్థసారథి



**అమరావతి, మే5(నినాదం న్యూస్):** పింఛను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పింఛను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు- కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పార్థసారథి తెలిపారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

- రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి
- వైకాపా శ్రేణులకు జగన్ సూచన



**అమరావతి, మే5(నినాదం న్యూస్):** రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు. ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు

## తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

- ఇరుదేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి
- ఎక్స్‌లో పోస్ట్‌చేసిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



**అమరావతి, మే5 (నినాదం న్యూస్):** భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు- డిప్యూటీ- సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధా కరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్టు చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కి టెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు. అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందన్నారు.

## ఐపిఎస్ అధికారి పిఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం

- అధికారులను ఇలా కేసుల్లో ఇరికించడం సరికాదు
- జగన్ తప్పుచేస్తే జగన్‌నే జైలులో పెట్టాలి
- ముంబై నటి జెత్వానీ కేసు అక్కడే తేల్చాలి
- మీడియాతో మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్



**రాజమండ్రి, మే5(నినాదం న్యూస్):** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై సీనియర్ రాజకీయ నేత, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు అరెస్టు చాలా పెద్ద తప్పు అని అభిప్రాయపడ్డారు.. రాజమండ్రిలో ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడ జైలుకు వెళ్లి పీఎస్ఆర్ ను కలిసి వచ్చానని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పీఎస్ఆర్ పై కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ముంబై నటి తనను రేప్ చేశారని ఫిర్యాదు ఇచ్చిందని , ముంబైలో ఆ కేసు పరిష్కారం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం చూపుతుందని వ్యాఖ్యానించారు. తాను మరి కొంతకాలం జైల్లో ఉండడానికి సిద్ధంగా ఉన్నానని పీఎస్ఆర్ నాతో చెప్పారని అన్నారు. ఈ కేసు కు సంబంధించి ముంబైలో పూర్తి సమాచారాన్ని సేకరించి త్వరలో మరోసారి మీడియా ముందుకు వస్తానని ఉండవల్లి అరుణ్ కుమార్ వెల్లడించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే కక్ష సాధింపు చర్యలు వద్దని గతంలోనే చెప్పానని ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. జగన్ తప్పు చేస్తే జగన్‌ని జైలులో పెట్టాలని చెప్పారు. పోలీసులను జైల్లో పెట్టవద్దని అన్నారు. చాలా మంది ఐపీఎస్, ఐఏఎస్‌లు తనకు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. అందులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఒకరని.. ఆంజనేయులు జైలుకి వెళ్లినప్పుడు చూడటానికి వెళ్లానని అన్నారు. డీజీ స్థాయి అధికారిని జైల్లో పెట్టడం ఇదే తొలిసారని ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు. పునర్విభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. పిటీషన్‌లో మార్పు చేసి ఏపీ పునర్విభజన తప్పు అని నిర్ధారించాలని మళ్లీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని తెలిపారు. 2014 ఫిబ్రవరి 18వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండానే ఏపీ విభజన చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక సీనియర్ న్యాయవాదిని ఏర్పాటు-చేసి సుప్రీంకోర్టులో కేసు పాలో అప్ చేయాలని కోరారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుకు ఒక ఆశాజ్యోతి అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పునర్విభజనలో ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో పిటీషన్ వేసి నేటికి 11 ఏళ్లు పూర్తయిందని వెల్లడించారు. పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే ఈ విషయంపై లేఖ రాశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ అఫిడవిట్ ఫైల్ చేయలేదన్నారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేసింది.. 43 సార్లు పార్టీ ఇన్ పర్సన్ గా కోర్టుకు హాజరయ్యాను.. ఆంధ్ర నుంచి ఈ విషయం ఎవరూ మాట్లాడరు అని ఆవేదన వ్యక్తం చేశారు.. విభజన చట్టంలో ఆంధ్రా కు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఒక ఆర్డర్ ఇవ్వండని కోర్టును కోరాము...పబ్లిక్ మీటింగ్‌లో మాత్రం ఆంధ్రాకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్నారు.. కానీ ఎక్కడ మాట్లాడాలో అక్కడ ప్రజాప్రతినిధులు మాట్లాడటం లేదని దుయ్యబట్టారు.. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక సీనియర్ అడ్వకేట్ ను తీసుకువచ్చి వాదన వినిపించమని చెప్పాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి అతి ప్రధానమైన ఆర్టికల్ 100 లోక్‌సభలో ఏపీ రిఆర్గనైజేషన్ చట్టం చేసే సమయంలో సక్రమంగా అమలు కాలేదన్నారు.. గతంలో పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి అనుకూలంగా స్పందించారని గుర్తుచేసుకున్నారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్..ఉగ్రవాదం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అందరూ సమర్థించాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. భారతదేశంతో యుద్ధం చేసే శక్తి పాకిస్తాన్‌కు లేదని చెప్పారు. యుద్ధం జరిగితే పాకిస్తాన్ నష్టపోతుందని అన్నారు. మతం ప్రధానమనేది భారతదేశంలో సరికాదన్నారు. ఇండియాలో 12 శాతం ముస్లింలు ఉన్నారని తెలిపారు. పాకిస్తాన్‌లో హిందువులు ఒక్క శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. ముస్లింలపై వ్యతిరేకత సృష్టించకూడదని.. కానీ పాకిస్తాన్‌ను వ్యతిరేకించాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టకూడదని చెప్పారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా నష్టం
- అకాలవర్షంతో అన్నదాతల ఆందోళన



**విజయవాడ, మే5(నినాదం న్యూస్):** అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. సోమవారం ఆయన పెద్దాపురం మండలం జె తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ , కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అకాల వర్షాలు ఏపీలోని పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి.. ఈదురుగాలులతో మొదలైన వర్షం.. గంటన్నరపాటు బీభత్సం సృష్టించింది..ఆదివారం కురిసిన అకాల వర్షం.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంటలకు పట్టిన పూట పగిలినట్టయ్యింది. చేతికి వచ్చే పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా వానకు గుర్రై రైతుల కలలను కరిగింపజేశాయి. మొక్కజొన్న, మామిడి, వరి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పంటలను ఎండబెట్టి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రైతుల ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కల్లంలో కాట వేసిన ధాన్యాన్ని అధికారులు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో, ఆ ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని మరోచోటికి తరలించే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కూలీల వ్యయాలు కూడా భారంగా మారాయి. ఇప్పటి వరకూ ఒక్క అధికారి కూడా వచ్చి మా పరిస్థితి చూడలేదు.. మా దయనీయం ఆయన పరిస్థితిని చూసి ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలి అని రైతులు వేడుకుంటున్నారు..వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానిక నేతలు అంటున్నారు. కల్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల సూచించారు.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్డి పూణే 411035, కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణే-అహ్మద్ నగర్ రోడ్ ఆఫ్, విమన్ నగర్, పూణే 411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్. 1వ అంతస్తు 4-2-24 సునీల్ భవనం ఎ నుండి జెడ్ వరకు మెగా ఎంపోరిమ్ ప్రకాశం రోడ్ మెయిన్ రోడ్ తుని 533401 ఆంధ్రప్రదేశ్. అధీకృత అధికారి వివరాలు: పేరు: విష్ణు కైమల్, ఇమెయిల్ ఐడి: vishnu.kaimal@bajajfinserv.in మొబైల్ నెం. +91 7972125519

అనుబంధం-4-ఎ (రూల్ 8 (6)లోని నిబంధనలను చూడండి)
SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం

ఈ నోటీస్ ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)కు తెలియజేయునది ఏమనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") వద్ద తనఖా పెట్టబడిన దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి, చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని, దిగువ తెలిపిన మొత్తము మరియు వర్తించు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు వగైరా రాబట్టు కొనుటకు వేలం ద్వారా విక్రయించబడును. క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ("ది రూల్స్") యొక్క రూల్ 8 & 9 ప్రకారం క్రింద వివరించిన బకాయిల రాబట్టుకొనుటకు "ఎలా ఉన్నది అలానే, ఏది ఎలా ఉన్నదో అది అలానే(( మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

ఇ-వేలం యొక్క వివరాలు

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. రమణ ఏజెన్సీస్ మరియు ప్రొప్రైటర్ పాలూరి శివ, నివాసం: సర్వే నెం 145, షాప్ నెం 01, శ్రీ ప్రకాష్ స్కూల్ ఎదురుగా, పి.ఎల్.పురం విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531126 మరియు ఎస్. నెం. 58/11, హనుమాన్ విగ్రహం దగ్గర, ఉద్దండపురం (గ్రా & పం), నక్కపల్లి (మం), విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్-531126. 2. పాలూరి శివ తండ్రి పాలూరి దొంగబాబు 3. రెడ్డి స్వాతి అలియాస్ పాలూరి స్వాతి భర్త పాలూరి శివ, ఇరువురి 2 & 3 నివాసం: 3-78, ఉద్దండపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 531126. సంప్రదించండి:- 9948084823 ఇమెయిల్: Email:sivajames823@gmail.com |
| రుణ ఖాతా నెంబర్ | P613PBL3306635 |
| సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | నోటీసు తేదీ 21-10-2023 డిమాండ్ మొత్తం రూ.33,37,978/- |
| 05.05.2025 నాటికి బకాయి మొత్తం | 05.05.2025 నాటికి రూ.42,20,595.75/- (రూపాయలు నలభై రెండు లక్షల ఇరవై వేల ఐదు వందల తొంభై ఐదు మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | ఆం.ప్ర., విశాఖ జిల్లా, నక్కపల్లి (మం), ఉద్దండపురం (గ్రా & పం), హనుమాన్ విగ్రహం దగ్గర, ఎస్.నెం. 58/11 వద్ద ఉన్న భూమి యావదాస్తి. ఏరియా 272 చ.గ.లు. సరిహద్దులు- తూర్పు-రోడ్డు, పడమర- పి శ్రీను & దివానం యొక్క స్థలం, ఉత్తరం- రోడ్డు, దక్షిణం:- రామల మన్నియ్య ఇల్లు. |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ.47,97,468/- |
| బయానా | రూ.4,79,746.8/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 23/05/25న ఉ. 11:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 22/05/2025 |
| బిడ్ పెరుగుదల మొత్తం రూ.లలో | రూ.25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు | తెలియదు |
| ఆస్తి తనిఖీ తేదీ | 07/05/25 నుండి 22/05/25 వరకు పని దినాలలో ఉ. 10 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో. |

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూల్ చేసిన తేదిన వేలం ఏదేని కారణముచేత విఫలమైనచో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేసుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ ముందుకు సాగెదరు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices లింక్‌ను రెఫర్ చేయగలరు.

తేదీ: 05.05.2025 బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రదేశం:- పూణే అధీకృత అధికారి

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై, పూణె రోడ్, అకుర్డి, పూణె-411035. కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణె-అహ్మెద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూణె-411014. బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 22-11-11, మొదటి అంతస్తు, ఈశ్వర టవర్స్, మావుళ్ళమ్మ దేవాలయం సెంటర్ దగ్గర, యాక్సిస్ బ్యాంక్ పైన, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534201. అధీకృత అధికారి వివరములు: పేరు: యెండూరి కుమార్, ఇ-మెయిల్: yenduri.kumar@bajajfinserv.in, మొబైల్ నెం. +917799468198.

అనుబంధము - 4-ఎ (రూల్ 8(6) నిబంధనలు చూడుము)
SARFAESI యాక్ట్, 2002 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") స్థిరాస్తుల అమ్మకము.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('బిఎఫ్ఎల్')కు** తనఖాపెట్టగా మరియు చట్టంలోని నిబంధన క్రింద బిఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు క్రింద తెలిపిన బకాయి మొత్తం మరియు వర్తించు తదుపరి వడ్డీ, ఛార్జీలను మరియు ధరలు మొ॥గు॥ వాటితో కలుపుకొని వసూలు చేసుకొను నిమిత్తం చేసుకొని అట్టి ఆస్తులను స్వాధీనం అమ్ముతున్నారు.
దిగువ తెలిపిన వివరముల ప్రకారం బకాయి వసూలు కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, (రూల్స్)లోని రూల్ 8 & 9 క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అలా" "ఏది ఎలా ఉందో అదే"** మరియు **"ఏదైతే ఉందో అది మొత్తం"** ప్రాతిపదికన అమ్మబడును.

**ఇ-వేలం వివరములు**

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | **1. శ్రీ బాలాజీ ఆక్వా నీడ్స్ యొక్క యజమాని ద్వారా,** నివాసం: షాప్ నెం. 33, శ్రీ సాయి వరలక్ష్మీ కాంప్లెక్స్, తాళ్ళరేవు మం॥, కాపులపాలెం జంక్షన్, భీమవరం, ఆంధ్రప్రదేశ్-533464 అదేవిధంగా ఇక్కడ కూడా ఆర్.ఎస్ నెం. 174/1, డి.నెం. 2-37 (పాత డి.నెం. 2-35(2), 2-35(3)), వండ్రం గ్రా॥, వండ్రం గ్రామ పంచాయతీ ఏరియా, ఉండి మం॥, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534199, **2. దండు జ్యోతి నాగ వెంకట కిరణ్ బాబు తండ్రి దండు వెంకట సుబ్బరాజు,** నివాసం: డి.నెం. 2-128/1, పోస్ట్ ఆఫీస్ వీధి, పోస్ట్ ఆఫీస్ దగ్గర, ఉండి మం॥, వండ్రం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534199, **3. దండు వరలక్ష్మి భర్త దండు వెంకట సుబ్బరాజు, నివాసం:** డి.నెం. 2-128/1, పోస్ట్ ఆఫీస్ వీధి, పోస్ట్ ఆఫీస్ దగ్గర, ఉండి మం॥, వండ్రం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534199, ఫోన్: 9014866669, ఇ-మెయిల్: sribalajiaquaneeds@gmail.com. |
| రుణ ఖాతా నెం. | 519BLSET076482 |
| 13(2) క్రింద చట్టబద్ధ డిమాండ్ నోటీసు తేది & మొత్తం | నోటీసు తేది: **09.08.2022** డిమాండ్ చేసిన మొత్తం **రూ. 21,07,158/-** |
| 05.05.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | **05.05.2025 నాటికి రూ. 35,79,637.93 (రూపాయలు ముప్పై ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఏడు మరియు పైసలు తొంభై మూడు మాత్రమే)** |
| స్థిరాస్తి వివరణ | ఆంధ్రప్రదేశ్-534199, పశ్చిమ గోదావరి, ఉండి మండలం, వండ్రం గ్రామ పంచాయతీ, వండ్రం గ్రామము వద్ద ఆర్.ఎస్. నెం. 174/1లోని డి.నెం. 2-37 (పాత డి.నెం. 2-35(2), 2-35(3)) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** బుద్ధరాజు త్రిమూర్తులు యొక్క గోడ, **పడమర:** బళ్ళ రాజయ్య యొక్క ఇల్లు, **ఉత్తరం:** గొట్టుముక్కల బంగారయ్య యొక్క గోడ, **దక్షిణం:** రాజా వీధి/పంచాయతీ సిసి రోడ్డు. |
| రిజర్వు ధర INR | **రూ. 16,64,744/-** |
| ధరావత్తు | **రూ. 1,66,474.4/-** |
| ఇ-వేలం తేది & సమయం | 23.05.25న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | **https://bankauctions.in** |
| ధరావత్తు దాఖలుకు ఆఖరి తేది | 22.05.25 |
| బిడ్డు పెంపుదల మొత్తం రూ. | రూ. 25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారములు | తెలియలేదు |
| ఆస్తి తనిఖీ తేది | తేది: 07.05.25 నుండి 22.05.25 వరకు ముందస్తు అనుమతితో ఏ పనిదినమునైన ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు. |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఏదైనా కారణములతో షెడ్యూల్ తేదీన వేలం నిర్వహించుటలో విఫలమైనచో సెక్యూరిటీలపై ఇంటరెస్ట్ అమలు పరుచుటకు, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించబడును. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు **https://bankauctions.in and https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices** కు దయచేసి రెఫర్ చేయగలరు.

**తేది: 05.05.2025** అధీకృత అధికారి
ప్రదేశం: పూణె బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

## వర్రా అరెస్ట్‌పై తప్పుడు అఫిడవిట్లు

- పోలీసులకు హైకోర్టు అక్షింతలు

**విజయవాడ, మే5(నినాదం న్యూస్):** పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది. 2024 నవంబర్ 8న అరెస్ట్ చేసి 10న చేశామని ఎలా చెప్తారని ప్రశ్నించింది. తాము తీసుకోబోయే చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని హైకోర్టు సూచించింది. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని కూటమి ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో వైఎస్సార్ జిల్లాకు చెందిన వర్రా రవీంద్రారెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో పుల్లప్పగారి హరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. రవీంద్రారెడ్డితో పాటు- అతడికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన గుర్రంపాటి సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లెకు చెందిన గురజాల ఉదయ్‌కుమార్‌రెడ్డిలు కూడా కారులో ఉండటాన్ని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే,ఈ అక్రమ కేసులపై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు ఈ ఏడాది మార్చి నెలలో వర్రా రవీంద్రారెడ్డికి పలు కేసుల్లో బెయిల్ మంజూరు చేసింది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
06 మే 2025
www.ninadam.co.in

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి..

**• అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం, మే05(నినాదం న్యూస్):** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన సిహెచ్. కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నేకల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ. బ్రాంచ్ నందు చేరానని, అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామానికి చెందిన కే. శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే. నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్థులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మే 16 వరకు రెవెన్యూ సదస్సులు

**• అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం , మే 05( నినాదం న్యూస్):** ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు క్రింద జిల్లాలోని బోనకల్ మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 16 వరకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేసి 22 గ్రామ పంచాయతీలలో ఒక రోజు చొప్పున ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు. బోనకల్ తహసిల్దార్ ఏ. పున్నం చందర్ ఆధ్వర్యంలోని టీం -1 మే 5న గార్లపాడులో రెవెన్యూ సదస్సు నిర్వహించగా, మే 6న తూటికుంట్ల, మే 7న రామాపురం, మే 8న బోనకల్, మే 9న చొప్పకట్లపాలెం, మే 10న చిరునోముల, మే 11న ఎల్ గోవిందాపురం, మే 12న లక్ష్మీపురం, మే 13న రవినూతల, మే 14న ముష్టికుంట్ల, మే 15న ఆళ్లపాడు, మే 16న గోవిందాపురం ఏ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. మధిర తహసిల్దార్ ఆర్. రాంబాబు ఆధ్వర్యంలో టీం-2 మే 6న సీతానగరం, మే 7న జానకిపురం, మే 8న పెద్దబీరవల్లి, మే 9న నారాయణపురం, మే 10న మోటమర్రి, మే 11న కలకోట, మే 12న రాయన్న పేట, మే 13న రాపల్లి, మే 14న బ్రాహ్మణ పల్లి, మే 15న చిన్నబీరవెల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సర్వీసులు జరుగుతాయని, బోనకల్, ఎల్ గోవిందాపురం, ముష్టికుంట్ల, రవినూతాలా, రాయన్నపేట, చిన్నబీరవల్లి గ్రామాలలో మాత్రం రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారంపై బోనకల్ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, బోనకల్ మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులలో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలి



**ఆళ్లపల్లి, మే 5 నినాదం న్యూస్:** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో సోమవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు కెక్కర్ల సునీత, సుతారి రమాదేవి, ముప్పారపు రాము, కీసరి సంతోష్, పూనెం నరేందర్ మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు మానుకోవాలని, ప్రతిపక్ష పార్టీలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికపై అనవసరమైన రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వారి ఉనికిని కాపాడుకోవడం కొరకు లబ్ధిదారుల ఎంపిక కరెక్ట్ కాదు అని మాట్లాడుతున్నారు మేము ఎంపిక చేసిన వారిలో అందరూ నిరుపేదలే ఉన్నారని మర్కోడు గ్రామపంచాయతీకి మొదటి విడతలో వచ్చిన ఇల్లులు మొత్తం 46 మర్కోడు గ్రామపంచాయతీలో ఇంకా ఇల్లు లేని పేదవారు ఉన్నారు వారందరికీ కూడా విడతల వారీగా ఇల్లులు ఇచ్చే బాధ్యత మన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు పది 10 సంవత్సరాల పాలనలో ఒక్క నిరుపేద వారికి కూడా ఇల్లు ఇవ్వలేదు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పేదవారికి ఇల్లు ఇస్తుంటే ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు జనాలను అయోమయానికి గురిచేస్తున్నారు ప్రతిపక్షాలు చెప్పే తప్పుడు మాటలు విని ప్రజలు ఎవరు మోసపోవద్దు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి ఇకనైనా ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికి కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని హితవు పలికారు.

## ఆస్తమా ప్రమాదకరమైన వ్యాధి

**• సకాలంలో నియంత్రించకపోతే మరణానికి కూడా దారి తీస్తుంది**

**• మెడికవర్ ఆసుపత్రి పల్మానాలాజీ వైద్యులు ప్రశాంత్**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 5 (నినాదం న్యూస్) :** ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి అని సకాలంలో నియంత్రించకపోతే ఇది మరణానికి కూడా దారి తీస్తుందని మెడికవర్ ఆసుపత్రి పల్మానాలాజీ వైద్యులు వై. ప్రశాంత్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాపై అవగాహన పెంచడానికి ప్రతి మే నెలలో ప్రపంచ ఆస్తమా దినోత్సవం నిర్వహిస్తారన్నారు. ఆస్తమా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోశ సమస్యగా ఉందన్నారు. భారతదేశంలో కూడా ఈ వ్యాధి కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయన్నారు. చాలా సందర్భాలలో ప్రజలు ఈ వ్యాధి లక్షణాలను గుర్తించరని, ప్రజలు దీనిని సాధారణ దగ్గు లేదా శ్వాస సమస్యగా విస్మరిస్తారన్నారు. ఆస్తమా ఇప్పుడు బ్రోన్చియల్ ఆస్తమా అని పిలువబడుతుందన్నారు. ఇది మీ ఊపిరితిత్తులను ప్రభావితం చేసే ఒక దీర్ఘ కాలిక వ్యాధి అని, ఇది నయం చేయలేని దీర్ఘకాలిక పరిస్థితి నిరంతర వైద్య చికిత్స అవసరమన్నారు. మీ ఊపిరితిత్తులలోని చిన్న వాయుమార్గాలు వాపు ఇరుకుగా మారడం వల్ల ఆస్తమా లక్షణాలు సంభవిస్తాయన్నారు. ముఖ్యంగా అస్తమాకు దారి తీసే అవకాశాలు రాత్రిపూట కొనసాగే పెరిగే దగ్గు, ఊపిరి పీల్చుకున్నప్పుడు, ప్రధానంగా మీరు గాలి వదిలేటప్పుడు, అలాగే పీల్చేటప్పుడు కూడా ఊపిరి ఆడకపోవుట వంటి శబ్దం,విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస ఆడకపోవడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. ఛాతీలో బిగుతు సాధారణ శ్వాస తీసుకోవడం కష్టతరం చేస్తుందన్నారు.ఆస్తమా వచ్చే ప్రమాదాన్ని అలెర్జీలు, పర్యావరణ కారకాలు, జన్యుపరమైన అంశాలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు,జీవనశైలి ఒత్తిడి వల్ల అస్తమాను పెంచే అవకాశం ఉందన్నారు.

## రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ..

# అధిక దిగుబడి సాధించాలి

**• కలెక్టర్ ముజుముల్ల ఖాన్**



**ఖమ్మం, మే 05( నినాదం న్యూస్):** శాస్త్రవేత్తలు అందించేటటువంటి సూచనలు పాటిస్తూ తక్కువ మోతాదులో రసాయనకి ఎరువులు పురుగుమందులు వాడుతూ నాణ్యమైన పంట ఉత్పత్తులను పండిస్తూ మార్కెట్ కనుగుణంగా అధిక లాభం వచ్చేటట్లు సాగు మెలకువలు రైతులు పాటించాలని జిల్లా కలెక్టర్ ముజుముల్ల ఖాన్ అన్నారు. సోమవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం రాంఖ్య తండ గ్రామంలో రైతు వేదిక లో రైతుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేలలు సేంద్రియ కార్బనాన్ని పెంపొందించుకుంటేనే భావితరాలకు సారవంతమైన భూములు అందజేయటం సాధ్యమవుతుందని అదేవిధంగా యువత ఎక్కువగా వ్యవసాయంలోకి వస్తున్నందున మార్కెట్ కనుగొనగా సేంద్రియ పద్ధతుల్లో పంటల ఉత్పత్తులు పండించి అధిక లాభాలు ఆర్జించవచ్చు అని యువ రైతులకు సూచించడం జరిగింది. పిఎసిఎస్ మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, రైతు సంఘం నాయకుడు నల్లమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఆధునిక వ్యవసాయంలో నేల సారం పూర్తిగా కోల్పోయి వెంటిలేటర్ పై ఉందని అటువంటి నేల సారాన్ని పునరుద్ధరించుకోవలసినటువంటి బాధ్యత ప్రతి ఒక్క రైతుది అని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య మాట్లాడుతూ రైతులు యూరియా వినియోగం అధికంగా చేస్తున్నారని దీని వలన పంట పొలాలలో చౌడుబారి దిగుబడులు తగ్గుతాయని కావున యూరియాని మోతాదు గురించి వాడకూడదని మరియు రైతులు వంటకాలానికి సంబంధించి విత్తనాలు పురుగుమందులు రసీదులు భద్రపరుచుకోవాలని రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు. వైరా కేవీకే శాస్త్రవేత్త రవికుమార్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సూచించినటువంటి ఆరు అంశాల పైన సలహాలు సూచనలు అందించడం జరిగింది. తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చు తగ్గించండి అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి వంటి అంశాల మీద రైతులకు సలహాలు సూచకంగా జీవించడం జరిగింది.

ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు వరిలో వెదజల్లెపద్ధతిని పాటించాలని తద్వారా సాగు ఖర్చు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూర్వకాల పద్ధతుల వ్యవసాయం చేయడం వల్ల నేల గాలి నీరు కలుషితం కాకుండా ఉంటుందని తద్వారా మనుషుల యొక్క ఆరోగ్యం ప్రభావితం కాకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందరపు సుధాకర్ రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రఘురాం , మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, రఘునాథపాలెం మండలం ఎంపీడీవో అశోక్ కుమార్ , డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిభ వేద వ్యాస్ శివ వెంకటేష్ శిరన్మై, రాంఖ తండా పంచాయతీ సెక్రెటరీ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులను పంపించేయాలి

**• సీపీ, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు బిజెపి వినతి**

**• కార్టన్‌సెర్చ్ నిర్వహించి జల్లెడపట్టాలి**

**• జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం, మే 05(నినాదం న్యూస్):** జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్దతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను ఛేదించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్టన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025-ఎఫ్.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవీ.రమేష్, శీలం పాపారావు, గంటేలా విద్యాసాగర్, పాలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నున్నా రవి కుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మధిర అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పెరుమాళ్లపల్లి విజయరాజ్, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, త్రీటౌన్ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి, రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్, నాయకులు రుద్ర ప్రదీప్, అత్తి విజయారెడ్డి, దొడ్డా అరుణ, మందా సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్, రవీందర్, యుగంధర్, ఆర్‌విఎస్.యాదవ్, శాసనాల సాయిరాం, పసుమర్తి సతీష్, దార్ల శంకర్, పి.జనార్దన్, పాలెపు రాము, మార్తి వీరభద్రప్రసాద్, టి.భద్రం, డి.దాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి..

**• బోనకల్ మండలం గార్లపాడులో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, మే05( నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. గార్లపాడులో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (67) దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఆర్ఐ మైథిలి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ పౌరులను వెళ్లగొట్టండి

**• ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 5 (నినాదం న్యూస్) :** జమ్మూ కాశ్మీర్ పహల్ గాంలో హిందువుల పైన జరిగిన ఉగ్రవా చర్య తరువాత దేశ అంతర్గత శాంతి భద్రతలో భాగంగా పాకిస్థాన్ పౌరులు భారతదేశంను విడిచి పోవాలి అనే కేంద్ర ప్రభుత్వ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా అమలు చేసి నిజామాబాద్ జిల్లాలో పాకిస్థాన్ పౌరసత్వం ఉన్న వ్యక్తులను వెళ్లగొట్టాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ధన్ పాల్, రాకేష్ రెడ్డిలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పాకిస్తాన్ పౌరసత్వం, చెల్లుబాటు కానీ వీసాలతో నివసించే వారిని గుర్తించి వారిని బహిష్కరించాలని సీపీకి సూచించారు. గతంలో నిజామాబాదులో పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులు పట్టుపడ్డ సందర్భాన్ని గుర్తు చేస్తూ అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేసి వారిని గుర్తించాలన్నారు. నగర అంతర్గత శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షం పాలిత రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేయడం లేదని, దీని మూలాన ఉగ్రవాదాన్ని పెంచి పోషించినట్లే అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కఠినంగా అమలు చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘతాం కలుగకుండా ఈ దేశ పౌరులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిస్‌వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

**• పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 5 (నినాదం న్యూస్) :** స్త్రీల ఆత్మగౌరవన్ని భంగపరిచే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీవోడబ్ల్యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెకరెట్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి అనంతరం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అనవసరమైనటువంటి అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. అందంగా ఉంటే ఆత్మవిశ్వాసం గుర్తింపు వస్తాయని అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమానకరమన్నారు. కార్పొరేటు వ్యాపారం కొరకు స్త్రీని అంగట్లో సరుకుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం నీచమైన పని అన్నారు. మహిళలను మరింత లైంగిక హింసకు గురి చేయడానికే తప్ప ఇంకోటి కాదన్నారు. తెలంగాణలో, దేశంలో మహిళలు ఎన్నడూ కూడా అందాల పోటీలు కోరలేదని వారి అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం మాత్రమే ఓట్లు వేయడం జరిగిందన్నారు. కానీ అధికారం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం,బిజెపి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా ప్రభుత్వ విద్య ఆసుపత్రులను కల్పించకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తున్నారన్నారు. బికినీ డ్రెస్సులు వేసుకొని తెలంగాణలో అందాల పోటీలు జరుగుతుంటే, ఏ రాజకీయ పార్టీ కూడా వ్యతిరేకించకుండా పెట్టుబడిదారులతో కలిసి ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. ప్రగతిశీల ఆలోచనలతో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయుటకై కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నగర అధ్యక్ష ,కార్యదర్శులు నీలం లక్ష్మి, జి.సంజన, పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారల్ మార్క్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, మే 5 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యువనేత పార్టీ అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు దేవుల నాయక్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆమెకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి తినిపించారు. అనంతరం స్థానిక నాయకులకు సత్కరించారు. వారు మాట్లాడుతూ .. ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని చెప్పారు , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పరిపాలన దక్షత పతకాల అమలు తీరు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని ప్రస్తుతం తరుణంలో కేసిఆర్ లాంటి నాయకత్వం దేశవ్యాప్తంగా ఎంతైనా అవసరమని ఆమె వివరించారు,అభివృద్ధిలో రాష్ట్రాలన్నీ అగ్రగామిగా నిలపాలన్నదే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముభారక్ చెక్కులు పంపిణీ



**అల్వాల్, మే 5 (నినాదం న్యూస్):** పేద ప్రజలకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, స్తానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంఆర్ఓ మరియు మా పార్టీ నాయకులతో కల్సి లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్యామ్, బాస్కర్ గౌడ్, శర్మ, తపస్, అకారం సాయి, కిట్టు, ప్రసన్న, గ్రీజ, వనజ, షాలిని, శైలజ ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే జారె

**• పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఆహ్వానం...**



**దమ్మపేట మే 5(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం హైదరాబాద్ లోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల మంజూరైన పోడు భూములను సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతో 100% సబ్సిడీతో సోలార్ విద్యుత్ బోర్లు మోటర్లు ఇస్తున్న క్రమంలో చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు గాను అదేవిధంగా అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామంలో 225/33 కేవి మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలోనే ముల్కలపల్లి మండలం కమలాపురం గ్రామంలో 225/33 కేవి లైన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని కావడిగుండ్ల, అశ్వారావుపేట, అచ్యుతాపురం, తిరుమలకుంట, పార్కలాగండి గ్రామాల్లో నూతనంగా మంజులైన విద్యుత్ స్టేషన్ల శంకుస్థాపనలకు, పైలెట్ ప్రాజెక్టు గ్రామం అయినా బెండలపాడులో బోర్ల ప్రారంభోత్సవాలకు రావాలని ఆహ్వానం అందించారు.

## తహసీల్దార్‌కు బిజేపీ నాయకుల వినతి



**ఎల్కతుర్తి, మే5(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి ఎమ్మార్వో కు బిజేపీ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి పరిణామాల అనంతరం. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో. భాగంగా భారతదేశంలో ఉన్న పాకిస్థాన్ వాళ్ళను. మన దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని అదే విధంగా మండలములో అక్రమంగా ప్రవేశించిన.పాకిస్తాను రోహింగ్యాలను గుర్తించి. అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తు. బిజెపి నాయకులు స్థానిక ఎమ్మార్వోకు. వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్. సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. ముష్కే వెంకటేష్ యాదవ్.జనగాని కిష్టయ్య.ఆడేపు శ్రీవర్ధన్.చీదురాల వెంకటేష్ .బీట్ల లింగయ్య.సింగరబోయిన రాజు కోడం రమేష్ .అల్లి కుమార్ .వంగ రవి .ఉడుత సూర్యనారాయణ. గన్నాబోయిన నాగరాజు.ముప్పు రమేష్.దాసరి తేజ.మంతుర్తి తిరుపతి... తదితరులు పాల్గొన్నారు

## సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి




**భూపాలపల్లి, మే 5 (నినాదం న్యూస్):** సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అధికా రులతో పాటు కార్మికులు చేయా లని భూపాలపల్లి ఏరియా సింగ్ రేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం జీఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు సంబంధించి అన్ని గనుల మేనేజర్స్, షిఫ్ట్ ఇంచార్జి లతో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన ప్రకారం లక్ష్యాలను సాధించేందుకు అందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఎస్డీఎల్ యంత్రాల పనిగంటలు పెంచాలని ఆయన సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన అధికారులకు, ఉద్యోగులకు తెలియజేశారు. కార్మికులు తప్పనిసరిగా కార్మికులకు ఇన్సెంటివ్ రావాలంటే నిర్దేశించిన టన్నుల బొగ్గు రవాణ జరిగేలా చూడాలని కార్మికులు 22 రోజులకు తగ్గకుండా హాజరు కావాలని జియం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవింద్ర , ఏరియా అధికార ప్రతినిధి మారుతి,కేటీకే ఓసి-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, ఏజీఎం(ఐఈడి) జ్యోతి, కేటీకే వన్ గ్రూపు ఏజెంట్ వెంకటరమణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను
# పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మే 5(నినాదం):** నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన రెండు కోట్ల నలభై లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాది ముభరక్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్దిదారులకు సోమవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందిగా మారిన ధరణి చట్టం స్థానంలో భూభారతి చట్టం తీసుకొచ్చిందని, ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ఎమ్మెల్యే మాదవారెడ్డి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,పిఏసిఎస్ మాజీ చైర్మన్ బొబ్బాలా రమణారెడ్డి, అంద్ర వీరారెడ్డి, మంద యాకయ్య గౌడ్, భూక్య గోపాల్ నాయక్, వైనాల అశోక్,ఎమ్మార్వోలు ఇతర అధికారులు అధికారులు పాల్గొన్నారు

## మంత్రి, జిల్లా అధ్యక్షుల పేరు వాడుకుంటే
# సహించేది లేదు
### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి



**మంగపేట, మే 05 ( నినాదం న్యూస్ ) :** మండల, జిల్లా స్థాయి అధికారుల వద్ద మంత్రి సీతక్క పేరు గాని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వారి పేరు గాని ఎవరైనా వాడుకుంటే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక విలేకరులతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కొందరు ఇసుక కాంట్రాక్టర్లు మంగపేట తహసీల్ కార్యాలయం, ఎంపీడీఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్, కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు అ పైడాకుల అశోక్ లతో మాట్లా డినం, మేము వారి మనుషులం అని చెప్పుకుంటున్నారని తెలిసిందన్నారు. ఎవరైనా అధికారుల దగ్గరకి వచ్చి మంత్రి సీతక్క పేరు గాని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వారి పేరు గాని చెపితే అలాంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా, మండల అధికారుల దగ్గర వారి వారి స్వప్రయోజనం కోసం ఎవరైనా నాయకుల పేరు వాడితే ఎంతటి వారైనా తప్పకుండ చర్యలు తీసుకుంతామనిహెచ్చరించారు. ఇసుక కాంట్రాక్టర్లు లీగల్‌గా, రూల్ టు రూల్ గానే చేసుకోవాలని అలా కాకుండా ఇల్లీగల్ గా నాయకులు ఎవరైనా వచ్చినా వారిపై చర్యలు తీసుకోవాలని, క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారు అయినా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని మైల జయరాం రెడ్డి హెచ్చరించారు.

## మల్లూరు జాతరకు ప్రత్యేక బస్సులు
### -వరంగల్ -2 డిపో మేనేజర్ జ్యోత్స్న



**మంగపేట, మే 05 ( నినాదం న్యూస్ ) :** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ది చెందిన మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మే 8 నుండి మే 10వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ( మల్లూరు జాతర ) సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు వరంగల్ -2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల, భక్తుల రవాణా సౌకర్యార్థం ఏటూరు నాగా రం నుండి మల్లూరు దేవస్థానం వరకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణం జరిగే మే 12, నాగవెల్లి కార్యక్రమం జరిగే మే 16 బస్సుల సంఖ్యను పెంచి ప్రతి 20 నిమిషములకు ఒక బస్సును ఉదయం 7 గంటల నుండి ఏర్పాటు చేసినట్లు, భక్తులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోగలరని ఆమె తెలిపారు.

## వర్గ సామాజిక జమిలి పోరాటాలే సమస్యలకు పరిష్కారం



**నర్సంపేట, మే 5(నినాదం):** దేశంలో పెరిగిపోతున్న అసమానత లకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని, ఈ క్రమం లో మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవస రమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్లో ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్ పోస్టర్లను పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ఆవిష్కరించారు.

# కొడవటంచ, లింగాల గ్రామాల్లో భూ భారతిపై అవగాహన

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, మే 5 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ, లింగాల గ్రామాలల్లో సోమవారం తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణల ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూధార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు ఉన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**నర్సంపేట, మే 5(నినాదం):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి బీజేపి ఆధ్వర్యంలోనర్సంపేట పట్టణంలో సోమవారం పాళాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూర్ సందీప్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి మార్గదర్శిని, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. జనగణన, కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమన్నారు.1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని పేర్కొన్నారు.చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు. ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసు కుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు.

డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని సందీప్ కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వద్దేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్ను), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్, నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి చిలువేరు అన్వేష్, నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా భద్రకాళీ బ్రహ్మోత్సవ వేడుకలు





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భద్రకాళి భద్రేశ్వరుని కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున పద్మశాలి కులస్తులు భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు భద్రకాళి ఆలయానికి చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ దంపతులు హాజరుకాగా పూజా కార్యక్రమాలకు ఆహ్వానించారు ఆలయ ఈవో భారతి. సన్నాయి వాయిద్యాల నడుమ పద్మశాలి కులస్తులు జై మార్కండేయ నినాదాలతో ఆలయంలో ప్రదక్షణ చేసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు భద్రకాళి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని మనసారా వేడుకున్నారు. భద్రకాళి అమ్మవారికి పాలాభిషేకం, కుంకుమభిషేకం, పూలాభిషేకం, తేనాభిషేకం, పలు రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించగా పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని వేడుకున్నారు. అనంతరం ఆలయ ఆహారంలో చేపట్టిన ఉయ్యాల సేవలో పద్మశాలి కులస్తులు పాల్గొని పూజలు చేశారు. అలాగే సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు పద్మశాలి మహిళలు పాల్గొని కుంకుమార్చన చేశారు. అనంతరం పద్మశాలి కులస్తులు సామూహిక అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు.తెలంగాణ ప్రాంత అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, కుసుమ సతీష్, హనుమకొండ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వేణుగోపాల్, గోరంటాల రాజు, శ్యామ్, సాంబారి సమ్మా రావు,దిడ్డి రమేష్, చిప్ప వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
- ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్
- టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ హాజరై ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కారం కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తం గా డీసిల్టేషన్ పనులను వెంటనే ప్రారంభించి ప్రధాన నాల పనులను వారంలోగా పూడికతీత పూర్తి చేయాలని ఇందుకు సంబంధించి శానిటేషన్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం తో వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రజావాణి కార్యక్రమంలో భాగం గా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన చాలా ఫిర్యాదులు పదే పదే పునరావృతం అవుతున్నాయని సరైన పరిష్కారం చూపక పోవడం వల్ల మళ్ళీ అవే ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పక్కగా అరికట్టాలని, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం లో భాగం గా ప్రక్రియ పూర్తి అయిన దరఖాస్తు దారులకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొన్నారు

## భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలి





**హుజూర్ నగర్ ( గరిడేపల్లి ) మే 05 ( నినాదం న్యూస్):** భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టం అమలు కోసం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం, తాళ్ల మల్కాపురం రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలంను ఎంచుకోవడం జరిగిందని,గరిడేపల్లి లో ఏప్రిల్ 17 న భూభారతి చట్టం అమలు, భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించామని, భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకోవాలని, ఆర్డీఓ ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించడము జరుగుతుందన్నారు.ధరణి చట్టం ఉన్నప్పుడు ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని,కానీ భూభారతి చట్టంలో ఆర్డీఓ ఆధ్వర్యంలో అంతకుమించి కలెక్టర్ ద్వారా సమస్యకు పరిష్కారం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలైతే తహసిల్దార్ ఆధ్వర్యంలో కూడా జరుగుతాయని తెలిపారు. సాదా బైనామాలు ఆర్డీవో ఆధ్వర్యంలో పరిష్కారం అవుతా యని తెలిపారు. రైతులు అడిగిన పలు సందేశాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ఎన్ రాజేందర్ రెడ్డి తహసిల్దార్ బండ కవితా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, రాంబాబు అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## బహుజన్ సమాజ్ పార్టీలో
# భారీ చేరికలు



**హుజూర్ నగర్ మే 05 ( నినాదం న్యూస్):** హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు అమరారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహుజన సమాజ్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ ఎర్ర రాంబాబు మరియు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమీది నరసింహారావు హాజరయ్యారు పలువురు కమ్యూనిస్టు పార్టీనీ వీడి బహుజన సమాజ్ పార్టీలో చేరిన సుధాకర్,వంశీ లతోపాటు కోదండరాంపురం నుంచి మచ్చ శ్రీకాంత్, నందిపాటి గోవర్ధన్, మచ్చ సాయిలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మహనీయుల ఆశయ సాధన కోసం ఏర్పాటుచేసిన పార్టీలో బహుజన యువకులు చేరడం హర్షణీయం అన్నారు. భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదని ప్రతి ఒక్క యువకుడు బీసీ ఎస్సీ ఎస్టీలు ఏకమై తెలంగాణ రాష్ట్రంలో బహుజన నీలి జెండాను ఎగిరివేయాలని దేశ సంపదలో మనం భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు తీసుకొని అర్హులైన నిరుద్యోగ యువతకు ఏటువంటి సిబిల్ స్కోర్ చూడకుండా అందరికీ ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులను తక్షణమే జారి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ అత్యధిక వార్డు మెంబర్లని గెలుచుకుంటుందని అదేవిధంగా ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ స్థానాలను కూడా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆదిమళ్ల బాబురావు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపవత్ కొండయ్య ట్రెజరర్ సురేష్ బాబు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దూరి సైదులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం బాధాకరం

- -అక్రమంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందిన వారి నుండి రికవరీ చేయాలి
- -ప్రభుత్వం సీనియారిటీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి



**కోదాడ,మే 5(నినాదం న్యూస్):** ఉద్యోగ విరమణ పొంది ఏడాది కాలం పూర్తి అయిన నేటి వరకు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకపోవడం బాధాకరమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోదాడ ఎస్ టి ఓ కార్యాలయం ఆవరణము నందు నిరసన తెలిపి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాగా ఏడాది కాలం నుంచి బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి మంజూరు చేయకుండా ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ సంఘ నాయకులమని చెప్పుకునే వారు మరికొందరు దొడ్డి దారిన పైరవీల ద్వారా బెనిఫిట్స్ అన్ని మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులను ఈ కుబేర్ నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పైరవీల ద్వారా అక్రమంగా లబ్ధి పొందిన వారి నుండి రికవరీ చేసి సీనియారిటీ ప్రాతిపదికన బెనిఫిట్స్ అందించాలని సంఘ పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ టి ఓ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో టాప్రా సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు శివరామయ్య, రిటైర్డ్ ఉద్యోగులు గోవిందరావు, మేకల సుధాకర్ రావు, తెల్లాకుల నాగేశ్వరావు, కే గోపి,సిరంగి నరసింహారావు, కే కృష్ణవేణి, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి



నాచారం, మే 5 (నినాదం న్యూస్) : నాచారం డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యలపై జలమండలి ఎండి అశోక్ రెడ్డిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి డివిజన్ సమస్యల పరిష్కారానికై నిధులు మంజూరు చేయించడం జరిగింది. రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మంజూరైన పనులకు టెండర్లు పెట్టకపోవడం పై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ విచారం వ్యక్తం చేయడం జరిగింది. ఈ విషయం పై జలమండలి జిఎం సంతోష్ కార్యాలయంలో కలిసి జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. దీనికి సంబంధించి మంజూరైన పనుల వివరాల ప్రతిని అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

- ఫలక్‌నుమ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మోహన్‌రావు



మహేశ్వరం, మే 5 (నినాదం న్యూస్): మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, ఇప్పటివరకు 94 కేసులు నమోదు అయినట్లు ఫలక్ నుమ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మోహన్ రావు తెలిపారు. సోమవారం ఫలక్ నుమ ట్రాఫిక్ పోలీస్ పోలీసుల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి జోనల్ హెరీమ్ కు తరలించి సోషల్ సర్వీస్ చేయి స్తామన్నారు. వారికి 18 సంవత్సరాల రావలసిన డ్రైవింగ్ లైసెన్స్ 25 ఏండ్ల తర్వాత వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులకు చలాన్ తో పాటు ద్విచక్ర వాహనాలకు సంవత్సర కాలం పాటు రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అబ్దుల్ ఖదీర్, ట్రాఫిక్ సిబ్బంది జైపాల్ రెడ్డి కె. హనుమాన్ సింగ్, హైదరాబాద్ జిల్లా సౌత్ జోన్ పీస్ కమిటీ ఫలక్ నుమ ట్రాఫిక్ అండ్ లా ఇన్ చార్జి వి. జవహర్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, మే 5 (నినాదం న్యూస్) : చర్లపల్లి డివిజన్ మింట్ కాలనీ లో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈ స్వరూప, కాలనీ వాసులు సత్తిరెడ్డి, స్వామి, గణేష్, శంకర్, తిరుపాల్, యూసుఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్




నాచారం, మే 5 (నినాదం న్యూస్) : మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగరావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షులు కత్తుల రాజ్ కుమార్, జయపాల్, లింగం, జమలయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## యువత సమాజసేవలో ముందుండాలి



మహేశ్వరం, మే 5 (నినాదం న్యూస్): సమాజ సేవలో యువత ముందుండాలని సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ శ్రీ కిషన్ శర్మ అడ్వకేట్, ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా ఘుజవుద్దీన్ అన్నారు. సోమవారం యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని సంజరి కన్వెన్షన్ హాల్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన పీస్ కమిటీ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ శ్రీ కిషన్ శర్మ అడ్వకేట్ ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా ఘుజవుద్దీన్ పీస్ కమిటీ సభ్యులతో కలిసి ఫలక్ నుమ వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు ఆధ్వర్యంలో డివిజన్ నూతన ఇంచార్జిగా వర్త్యవత్ జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. నూతనంగా కమిటీ ఫలక్ నుమ ఇన్ చార్జి గా జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ... కమిటీ సభ్యులు పెద్దలందరికీ తనను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. ప్రజలందరూ హిందూ, ముస్లిం ఏకతాటిపై రావాలని శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలన్నారు. సమాజ సేవలో పీస్ కమిటీ సభ్యులుముందుండాలన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమయస్ఫూర్తిగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక పరిమాణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రోజుల్లో మహానగరంలో 24 వర్కింగ్ అవర్స్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫలక్నామ ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, కమిటీ సభ్యులు బండపల్లి డేవిడ్, చత్రు నాయక్, అభిమానులు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, పెద్దలు మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, నగరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



అల్వాల్, మే 5(నినాదం న్యూస్) : అల్వాల్ పట్టణ పరిధి సాయి సూర్య ఎంక్లేవ్, ఫేస్ -2, మురళీకృష్ణ కాలనీ, వాసవి టెంపుల్ రోడ్, ఆదివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆరంభమైంది. రెండవ రోజు విగ్రహ శోభాయాత్ర, జలాధివాస ఉత్తాపన, మహాస్నపన కలశ స్థాపన, చండీ హెూమం, దాన్యాధివాసం, అన్న ప్రసాద వితరణ జరిపారు. ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 4వ తేదీ ఆదివారం నుండి 8వ తేదీ గురువారం వరకు జరుగుతాయని దేవాలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ప్రతినిత్యం చతుర్వేద పారాయణములు, రామాయణము, శ్రీమత్భాగవత పారాయణంలు జరుగుతాయని, కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మరియు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిష్ఠాపన చార్యులు బ్రహ్మశ్రీ తెగుళ్ల సనాతన సారథి కృష్ణ యజుర్వేద పండితులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనందబాబు, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్ పెద్ది రమేష్, శివ, ఆలయ ధర్మకర్తలు, జీవిత సభ్యులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే కొత్త చట్టం

- అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్





మేడ్చల్ మల్కాజిగిరి, మే05,(నినాదం న్యూస్): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ దరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను సమస్యల వారిగా విడివిడిగా బంచులుగా చేసుకోవాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కీసర మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.

అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సదస్సులలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఎంఆర్ఓ అశోక్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతులు లేని క్రషర్‌ను నిలిపివేయాలి





- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రాజు గౌడ్, మాదారం గ్రామస్తులు

జిన్నారం/ పటాన్ చెరు మే 05 (నినాదం న్యూస్): జిన్నారం మండలం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామ పరిది సర్వేనెంబర్ 210 లో నూతనంగా ఏర్పాటు చేస్తూ నిర్వహింపబడుతున్న ఏపిఏ క్రషర్ కు ఎలాంటి అనుమతులు లేవంటూ ఈ క్రషర్ ఏర్పాటు వల్లా మాదారం గ్రామ ఉనికి ప్రమాదంలో పడే ప్రమాదం పొంచి ఉందని ఆరోపిస్తూ మాదారం గ్రామస్తులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాదారం గ్రామస్తులు మాట్లాడుతూ... ఏపిఏ క్రషర్ వల్లా స్థానిక చెరువు, కుంటల్లో పేలుడు పదార్థాల వ్యర్థాలు కలవడం వల్లా చెరువు, కుంటల్లో చేపలు చనిపోయి మత్స్యకారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడిందంటూ వారు ఆరోపించారు. అంతేకాకుండా భారీ పేలుళ్లు జరపడం వల్లా గ్రామంలో ని ఇండ్లకు బీటలు వారుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు ఆ క్రషర్ పక్కనుండి ఇతర గ్రామా నికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు లో ప్రయాణం సాగించడం ప్రమాదకరంగా మారిందని వారు అన్నారు. దీంతోపాటు పాఠశాలకు అతి సమీపంలో ఈ క్రషర్ ఉండడం వల్లా విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందికరంగా మారినట్లు వారు ఆరోపించారు. ఈ క్రషర్ వ్యవహారం పై నాలుగు సార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని ప్రజావాణి తోపాటు సంబంధిత శాఖల అధికారులకు, స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఈ క్రషర్ కు అసలు అనుమతులే లేవని ఐనా ఏ అధికారి ఇక్కడి వైపు చూడడమే లేదని వారన్నారు. ఇకనైనా ఈ క్రషర్ ఏర్పాటును వెంటనే నిలిపేయాలని ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్ సింగ్, కుమార్, లక్ష్మణ్, రామకృష్ణ , నరసింహా, లింగం, నర్సింగరావు, ఎల్లయ్య, వెంకటేష్ గౌడ్, గణేష్, దుర్గా సింగ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

- విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం



జిన్నారం/ పటాన్ చెరు మే 05 (నినాదం న్యూస్): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్, లాలాబావి, పెద్ద చెరువు మీదుగా బంధం కొమ్ము వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 23 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బంధం కొమ్ము పరిధిలో విద్యుత్ స్థంబాల తరలింపు, నూతన లైన్ల ఏర్పాటు కోసం గతంలో 4 కోట్ల 70 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వాణి నగర్ నుండి పెద్ద చెరువు వరకు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అతి త్వరలో మిగిలిన పనులను సైతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎమ్మార్వో వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి



- సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీచేసిన డీఆర్ఓ హరిప్రియా

మేడ్చల్ మల్కాజిగిరి, మే05(నినాదం న్యూస్): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను తహాసీల్దారు రాజశేఖర్ రెడ్డితో కలిసి డిఆర్ఓ హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (91) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 5 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజులరామారం డివిజన్ "ఓక్షిత హిల్ వ్యూ" కాలనీలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించి కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, వరదనీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో నెలకొని భూగర్భ డ్రైనేజీ, వరద నీటి సమస్యకు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ.చెన్నారెడ్డి, ఈఈ కిష్టప్ప, వాటర్ వర్క్స్ అధికారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఓక్షిత హిల్ వ్యూ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ, సురేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, మే 5 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పదవ తరగతి ఫలితాలలో శ్రీచైతన్య హైస్కూల్ లోని 27 మంది విద్యార్థులకు 550 పైన మార్కులు సాధించడంతో పాటు 100% ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహమ్మద్ సుహాన్, హిమాన్షు, కీర్తన అనే విద్యార్థులకు ఎమ్మెల్యే మెడల్స్ ను బహుకరించి విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాదు, ఆ లక్ష్యాలను చేరుకునే విధంగా చదువులో రాణించినపుడు భవిష్యత్తు బంగారుమయంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే కార్పొరేషన్ ధ్యేయం

- జేఎంసీ కమిషనర్ వసంత



జవహర్‌నగర్, మే 5 (నినాదం న్యూస్): పరిసరాల పరిశుభ్రతే కార్పొరేషన్ ప్రధాన ధ్యేయమని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే, ప్రజలకు ఏ వ్యాధులు రావని ఆరోగ్యవంతమైన జీవనాన్ని పరిసరాలు అందిస్తాయని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చునని, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ .వసంత పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ దావకానకు వెళ్లే దారిలో డ్రైనేజీ పొంగిపొర్లుతుందని స్థానికులు ఫిర్యాదు చేయగా స్పందించిన కమిషనర్ సంబంధిత మున్సిపల్ సిబ్బందిని ఆదేశించగా కమిషనర్ ఆదేశాల మేరకు పొంగుతున్న డ్రైనేజీని డిస్లిస్టింగ్ చేసి డ్రైనేజీని మొత్తం క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తికి చలివేంద్రాల ఏర్పాటు



అల్వాల్, మే 5 (నినాదం న్యూస్): వేసవి కాలంలో ప్రజల దాహార్తిది తీర్చడానికి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రధాన కూడలి లలో 20 పైగా చలివేంద్రాలను ఏర్పాటుచేసినట్లు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు తీవ్రతకు పనుల నిమిత్తం ప్రయాణం చేసే ప్రజలకు చల్లటి మంచినీటిని అందించాలనే సంకల్పంతో మల్కాజిగిరి నియోజకవర్గంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వేగంగా స్పందించడం జరిగిందని , ఇలాగే నాయకులు ప్రతి విషయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో దంత సంరక్షణ విభాగం

- అధునాతన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మేడ్చల్ మల్కాజిగిరి, మే05 (నినాదం న్యూస్): మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన దంత సంరక్షణ విభాగం ఈ రోజు ఒక ముందడుగు వేసింది. డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) ఒక రోగికి పై భాగంలోని మొదటి మోలార్ దంతానికి రూట్ కెనాల్ చికిత్స (ఆర్ సీ టి)ను విజయవంతంగా నిర్వహించారు, ఇది ప్రభుత్వ రంగంలో ప్రాథమిక స్థాయిలో జరిగిన రూట్ కెనాల్ చికిత్సలలో మొట్టమొదటిదిగా గుర్తించబడుతోంది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటువంటి అధునాతన దంత చికిత్స సేవలు ప్రారంభం కావడం మాకు గర్వకారణం. మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలు ఈ ఉచిత దంత చికిత్స సేవలను ప్రతిరోజు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా, డాక్టర్ పి. వినోద్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ దంత చికిత్స సేవలు ఉచితంగా అందించబడుతున్నాయి. ఇందులో నోటి పరీక్ష, పిట్ అండ్ ఫిషర్ సీలెంట్స్ వంటి నివారణ చర్యలు ఉన్నాయి. అలాగే దంతాలలో పూత తొలగించి పూరణ (ఫిల్లింగ్), రూట్ కెనాల్ చికిత్స (ఆర్ సీ టి), తాత్కాలిక పూరణలు, అవసరమైతే క్రౌన్‌ల అమరిక వంటి పునరుద్ధరణ చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయి. దంతాలు కోల్పోయినవారికి పూర్తి డెంచర్లు లేదా పాక్షిక డెంచర్లు అమర్చడం, పాడైన దంతాలను తొలగించడం, పిల్లల దంత సంరక్షణ (పాల దంతాల ఎక్స్‌ట్రాక్షన్, ఫ్లోరైడ్ చికిత్స మొదలైనవి) వంటి సేవలు కూడా అందిస్తున్నారు. అంతేకాకుండా, గొంతు వ్యాధులు (జింజివైటిస్, పీరియోడోంటైటిస్) కు సంబంధించిన చికిత్సలు, అత్యవసర దంత చికిత్సలు (ఇన్ఫెక్షన్లు, గాయాలు) విరిగిన దవడలకి శస్త్రచికిత్స ద్వారా ప్లేట్లు అమర్చటం, గడ్డలు తొలగించటం జరుగుతోంది ఈ అధునాతన సేవలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అందుబాటులో ఉన్నాయి. ప్రజలందరూ ఈ ఉచిత దంత చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని డా సి ఉమ గౌరీ తెలిపారు.

## నీటి సరఫరా సమస్యపై కార్పొరేటర్ ఫిర్యాదు



కుత్బుల్లాపూర్, మే 5 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్, పీ పీ నగర్ అంబేద్కర్ నగర్, ఉమాదేవి నగర్ పరిధిలో వాటర్ సమస్యలపై ప్రజావాణిలో జి. ఎం అశోక్ కుమార్ కు బిజెపి నేత డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులరామారం డివిజన్ లో తాగునీటి సరఫరా విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయని, వేసవి ఎండల తీవ్రత పెరిగినందున జలమండలి అధికారులు నీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, సుంకరి చందు, ఎం వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఎం రమేష్, గుండె రావు, పటేల్, గురునాథ్, సాయిరాం పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రజావాణి ఫిర్యాదులు 348 : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మే 5(నినాదం న్యూస్):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలె క్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదన పు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీక రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరి ష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదే



శించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారు లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్ డాక్టర్ల నిర్లక్ష్యం.. రోగికి ప్రాణ సంకటం

## మహిళ కడుపులో కాటన్ ప్యాడ్ మర్చిపోయిన డాక్టర్: కమలాపూర్ ప్రభుత్వ హాస్పిటల్లో ఘటన

**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్)**
డెలివరీ సమయంలో వైద్యుల నిర్ల క్ష్యంతో మహిళ కడుపులో కాటన్ ప్యాడ్ మరిచిపోయి కుట్లు వేయడంతో ప్రాణా పాయ స్థితితో కొట్టుమిట్టులాడిన సంఘటన హన్మకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలో చోటు చేసు కుంది. హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత వారం రోజుల క్రితం మండల కేంద్రంలో ప్రసవం కోసం వచ్చిన ఉప్పల్ గ్రామానికి చెందిన వానరాసి తిరుమల అనే మహిళ డెలివ రీకి రాగ డెలివరీ చేసిన అనంతరం అదే



సమయంలో వైద్యులు క్లాత్ అందులోనే వుంచి కుట్లు వేయడంతో ప్రాణాపాయ స్తితికి చేరుకుంది ఆ బాలింత,కడుపు నొప్పితో మళ్ళీ ఆసుపత్రికి వచ్చి రెండు గంటలైనా అందుబాటులో వైద్యులు ఎవరు లేరని, ఫోన్ చేసిన వైద్యులు ఎవరు రాకపోగా, హాస్పిటల్లో ఆయాల తో వైద్యం చేయించారన్నారు .అందు బాటులో లేని వైద్యులు, ఫోన్ కాల్ ద్వారానే వైద్య సిబ్బంది తతంగం నడి పిస్తు, ఆసుపత్రికి వచ్చిన మహిళా బంధువులు నిలదీయగా డెలివరీ సమయంలో మొబైల్ ఫోన్లు మాట్లాడు తూ పట్టింపు లేకుండా వ్యవహరించా రని బంధువుల ఆరోపిస్తున్నారు. ఆసు పత్రి సూపరింటెండెంట్ నిర్లక్ష్య ధోరణితోనే వైద్య సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్నారని స్థానికుల మండి పడుతు న్నారు.మరో ప్రాణం బలి కాకముందే ఆసుపత్రి ప్రక్షాళనకు చర్యలు చేపట్టా లని మండల ప్రజలు కోరుతున్నారు.

### వడదెబ్బ పట్ల ఉపాధి హామీ కూలీలు

# అప్రమత్తంగా ఉండాలి

## హెల్త్ ఎడ్యుకేటర్ ఏ మోహన్ రెడ్డి



**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్):**
వేసవి ఎండల తీవ్రతల కు ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కూలీలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కావున ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం వావిలాల గ్రామములోని పెద్ద చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవ గాహన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలకు మరియు వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివార ణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం మరియు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయం లో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని తెలిపినారు. ఎండ వేడిమికి డి హై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, రమ ఏఎన్ఎం ఆశా కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు•

# విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం



**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్):**
విద్యుత్ ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరం అని ఎం.రమేష్ బాబు ఎస్ ఈ ఆపరేషన్, కరీంనగర్ తెలిపారు.శనివారం జమ్మికుంట లోని సువర్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందికి వినియోగదారులకు విద్యుత్ సంబంధిత ప్రమాదాల దూరంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివ రించారు. ముఖ్యంగా విద్యుత్ తో పని చేసే సందర్భాల్లో ఆచరించవలసిన భద్రతా మార్గదర్శకాలను పాటించడం వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందితో పాటు ప్రజల్లో కూడా భద్రతపై చైతన్యం పెంచే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి మరియు డివిజనల్ ఇంజినీర్ (టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్) ఉపేందర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఇ) సిహెచ్.రాజేందర్, జమ్మికుంట సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వేసవి క్రీడా శిక్షణ తరగతులను

# సద్వినియోగం చేసుకోవాలి

## నగర పాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్

**కరీంనగర్, మే 5(నినాదం న్యూస్):**
నగరపాలక సంస్థ ద్వారా 12 వ తేదీ నుండి నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను విద్యార్థిన విద్యార్థులు సద్వినియోగం చేస్కోవాలని కమీ షనర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో సోమవారం రోజు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నగరంలో క్రీడాకా రులను ప్రోత్సహించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, క్రీడా శాక సహకారంతో ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని క్రీడల్లో సాధన చేసి. మంచి మెలకువలు నేర్చుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ఏర్పాటు చేస్తున్న,ఉచిత వేసవి క్రీడా శిక్షణ లో పాల్గొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు, రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆదేశాల మేరకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు క్రీడా రంగంలో ప్రధాన పాత్ర పోషించే. ముఖ్యమైన 16 క్రీడా అంశాలను ఎంపిక చేశామని తెలిపారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, క్రికెట్, చెస్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, హాకీ, జూడో, ఖోఖో, కబడ్డీ, కరాటే, సాఫ్ట్ బాల్, వాలీ బాల్, యోగా, రెజ్లింగ్ క్రీడల్లో అంబేద్కర స్టేడియం వేదికగా కోచ్ ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగు తుందని అన్నారు. సంబంధిత క్రీడాంశాల్లో 6 సంవత్సరాల నుండి 18 సంవ త్సరాల లోపు వయస్సు గల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ నెల 2నుండి 9వ తేదీ వరకు సాయంత్రం 5 లలోపు మీకు ఆసక్తి కలిగిన



క్రీడల్లో ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్ స్థానిక అంబేద్కర్ స్టేడియంలో దరఖాస్తు చేస్కోవాలని పిలుపు నిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించి క్రీడల్లో పాల్గొనేలా చూడాలన్నారు. మానసిక శారీరక ధారుధ్యం పెంచే క్రీడల్లో మీ పిల్లలకు చక్కటి క్రీడా నైపుణ్యం. మెలకువలను నేర్పించాలని పిలుపు నిచ్చారు. అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఉచిత వేసవి క్రీడా శిక్షణ తర గతుల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకే అంబేద్కర్ స్టేడియంలో కోచ్ ల ద్వారా శిక్షణ తరగతులను నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ అనంతర పప్రతి రోజు విద్యా ర్థులకు పౌష్టికాహారంగా పాలు, గుడ్డు, అరటి పండ్లు కూడ అందించడం జరు గుతుందని తెలిపారు. వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రతి ఒక్క విద్యార్థి సద్వి నియోగం చేస్కోవాలని పిలుపు నిచ్చారు.

### జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన

# బత్తుల మానసకు సన్మానం

**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్):**



ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన విద్యానగర్ కు చెందిన బత్తు ల మానసను వారి స్వగృహంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమల్ల శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ బత్తుల మనో జ్, బత్తుల ఉమాదేవి దత్తపుత్రిక బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. బలహీన వర్గాలకు చెందిన పద్మశాలి ముద్దుబిడ్డగా అలుపెరుగని శ్రమతో న్యాయమూర్తిగా ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ ప్రాంతానికి గర్వకారణమని తమ సంతోషాన్ని వ్యక్తం చేసినారు. సమాజంలోని పేదలు, అట్టడుగు వర్గాలకు తగిన న్యాయం జరిగే విధంగా ఒక న్యాయదేవతగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ అందరి మన్ననలను పొందాలని కోరుకుంటూ బత్తుల మానస న్యాయమూర్తిగా భవిష్యత్లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించినారు. కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సందేల వెంకన్న , హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్, హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ ఆకుల సదా నందం, పూలే జయంతి కమిటీ ఉపాధ్యక్షుడు గోస్కుల మధుకర్ పాల్గొన్నారు.

# హత్యా యత్నం కేసులో నిందితుడి అరెస్టు

**కరీంనగర్, మే 5(నినాదం న్యూస్):**
కరీంనగర్ పట్టణంలోని సిక్కువాడిలో గత నెల 18న జరిగిన హత్యా ప్రయత్నం కేసులో నిందితు డిని పోలీసులు అరెస్టు చేశారు. సిక్కువాడిలోని అమ్మ మెస్‌లో వంట పని చేస్తున్న అన్నమనేని మంజులను ఆమె భర్త అన్నమనేని కొమురయ్య హత్య చేయాలని ప్రయత్నించాడు. హోటల్‌లోని పొయ్యిపై ఉన్న వేడి కూరను మంజుల మీద పోయడంతో ఆమె ముఖం, ఛాతి, వీపు భాగాల్లో తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి.హోటల్ యజమాని విజయ్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా మంజులను ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స అనంతరం మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గుడిపెల్లి రాజన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా నిందితుడు అన్నమనేని కొమురయ్యను పోలీసులు సోమవారం రోజున అరెస్టు చేశారు. అనంతరం అతడిని న్యాయస్థానంలో హాజరుప రిచి జైలుకు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొమురయ్యకు మొదటి నుండి తన భార్యపై అనుమానం ఉండేది. అంతేకా కుండా, భార్య మంజుల గతంలో మహిళా పోలీస్



స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. దీని కారణంగా కొమురయ్య తన భార్యపై కక్ష పెంచుకుని ఆమెను చంపాలని ప్రయత్నించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు ఈ కేసుపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

### హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో

# తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

- ధర్మాన్ని కాపాడడమే హిందూ ఉత్సవ సమితి లక్ష్యం
- క్యాలెండర్ ఆవిష్కరణ సభలో వేద పండితుల ఉద్ఘాతన



**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నూతన తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఆవిష్కరణ లో భాగంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జమ్మికుంట పుర ప్రముఖులు వేద పండితులచే హిందూ ధర్మ సంరక్షణ, ధర్మాన్ని కాపాడే విధంగా మన సంస్కృతి సంప్రదా యాలకు నిలువుటద్దం అని మాసాలను తెలుగులో ప్రచురించడం చాలా అభి నందనీయమని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు మేము ఎల్లవే ళలా మీ వెంట ఉంటూ ముందుకు తీసుకెళ్తామని జమ్మికుంట పట్టణ పురో హితులు డింగరి హరికృష్ణమాచార్యులు, మండలేముల కపర్తి శర్మ, డింగరి రవికుమార్, సముద్రాల ప్రసాద్,మరింగంటి సంతోష్ కుమరా చార్యులు, ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, పంచముఖ దేవస్థానం చైర్మన్ మల్లయ్య, సిరిమల్లె జయేందర్, తేల రాజమౌళి, పోలసాని సుధాకర్ రావు, యమసాని సమ్మయ్య, శీల జయప్రకాష్, బుర్ర శివయ్య, ఎక్కటీ రగోతంరెడ్డి, పొన్నగంటి రవికుమార్(పీజేఆర్) ఉడుగుల మహేందర్, మురికి మహేష్, రావుల శ్రీనివాస్, ఎగ్గని చందు, కైలాస కోటి గణేష్, దేవులపల్లి నవీన్, ఎదలా పురం అశోక్, పుల్లూరి ఈశ్వర్, పొన్నగంటి సురేష్, సంధిరీ సారంగపాణి, గుడికందుల తదితరులు సుదర్శన్ పాల్గొన్నారు.

# వీణవంక తహసీల్దార్ గా మంజుల...

**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్):**
వీణవంక మండల నూతన తహసీల్దార్ గా మంజుల సోమవారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో వీణవంక తహ సీల్దార్ గా విధులు నిర్వహించిన గుర్రం శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా సైదాపూర్ మండలానికి వెళ్ళగా అక్కడ



తహసీల్దార్ గా పని చేసిన మంజుల వీణవంక కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డీటీ నిజామొద్దీన్, సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి రెవెన్యూ సమస్యలు ఉన్నా నేరుగా కార్యాలయానికి వచ్చి సమస్యలను పరి ష్కరించుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని తహసీల్దార్ మంజుల తెలిపారు.

# డంపు యార్డ్ తొలగించుటకు చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ తో 9వ డివిజన్ కోతి రాంపూర్ వివిధ కాలనీ వాసులు ప్రజా వాణిలో విజ్ఞప్తి

**కరీంనగర్, మే 5(నినాదం న్యూస్):**
కరీంనగర్లోని డంపు యార్డు ను తొలగించ డానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ తొమ్మిదో డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 9వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ ప్రజలు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ కి డంపు యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. కరీంనగర్ పట్ట ణంలోని మొత్తం చెత్తను ఇక్కడికి పంపిస్తూ ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ కు కేంద్ర బిందువుగా మార్చారని తెలిపారు. పట్టణంలోని అనేక డివిజన్లో జిమ్, వాకింగ్ ట్రాక్స్ , ఆహ్లాదకరమైన పార్క్ లు ఏర్పాటు చేస్తే ఇక్కడి 9వ డివిజన్ ప్రాంతాన్ని మాత్రం పట్టణంలోని చెత్త కేంద్రంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని పేర్కొన్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఆహ్లాదకర మైన జీవనాన్ని కొనసాగిస్తే, తామంతా అనునిత్యం ఇబ్బంది పడుతూ, అనారోగ్యాల బారిన పడే పరిస్థితులు వచ్చాయన్నారు. డంపు




యార్డ్ వల్ల రాంపూర్ ప్రజల జీవన పరిస్థితి దయ నీయంగా మారిందని తెలిపారు. దట్టమైన పొగలు, చెత్తాచెదారం, వ్యర్థాలు, కుళ్ళిపోయిన పదార్థాల దుర్వాసనలతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జీవించలేని పరిస్థితిలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. 9వ డివిజన్ ప్రజలను పట్టిపీడిస్తున్న డంపు యాడు సమస్య పరిష్కా రాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా అధికారులు , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సత్వరం చర్యలు చేపట్టా లని కోరారు. స్థానిక ప్రజల ప్రాణాలకు ముప్పుగా తయారై గుట్టలు గుట్టలుగా పేరుక పోయిన చెత్త ను తొలగించి, కోతి రాంపూర్ నుండి డంపింగ్ యార్డ్ ను తక్షణం తొలగించడానికి చర్యలు చేప ట్టాలని కోరారు. లేకపోతే సమస్య పరిష్కారం కోసం డంప్ యార్డ్ బాధితుల సంఘం, కరీంన గర్ జేఏసీ పేరిట ఇకపై పోరాటాలను ఉదృతం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

### దండి రవీందర్ ఆధ్వర్యంలో

## ఘనంగా సుడా చైర్మన్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, మే 5 (నినాదం):**
కాంగ్రెస్ నగర అధ్యక్షులు కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం



సుభాష్ నగర్ లోని 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దండి రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ఇలాంటి జన్మదినం మరెన్నో జరుపుకోవాలని దండీ రవీందర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ మన్నెంపెల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య,ఇరుకుల్ల యాదగిరి, కొంకటి రాజారామ్, ఏగ్గడి జగన్, పులి సుమన్,పలువురు మహిళలు యువకులు పాల్గొన్నారు.

### డా. ప్రసాదరావు ప్రోత్సహం,

# ప్రేరణతో మంచి మార్కులు సాధించాను

**కరీంనగర్, మే 5(నినాదం న్యూస్) :**
పారమిత విద్యాసం స్థల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు ప్రోత్సహం, ప్రేరణ వలన 2025 పదవ తరగతి పరిక్షల్లో 600 మార్కులకు, 550 మార్కులు



సాధించానని పల్లెర్ల సాయి శశాంక్ అన్నారు.30 ఏళ్ళ కిందట మా కుటుంబం సిద్దిపేట జిల్లా శనిగరం నుండి, కరీంనగర్ లో నివాసము ఉంటున్నాము. నా విద్యా భ్యాసము నర్సరి నుండి, 10వ తరగతి వరకు పారమిత హైస్కూల్ మంకమ్మతోట కరీంనగర్ నందు చదువుకున్నాను. ఇదే విద్యా సంస్థలో మా నాన్న పల్లెర్ల రాజు, గత 28 సంవత్సరాల నుండి డీటీపీ ఆపరేటర్ గా పారమిత లో పనిచేస్తున్నాడు. పారమిత విద్యా సంస్థ అందించే మంచి విద్య వలన, చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రోత్సహం, ప్రేరణ వలన నేను మంచి మార్కులు సాధించాను నాకు, మా అన్నయ్య పల్లెర్ల ఆదిత్య ఇదే విద్య సంస్థలో నర్సరి నుండి పదవతరగతి వరకు చదివి నాడు. నాకు, మా అన్నయ్యకు ఉచిత విద్య అందించినందుకు మేము, మా కుటుంబం డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్ పి.అనుకర్ రావు కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

# దేశవ్యాప్తంగా ప్రతి ఇంటి నుంచి ఆర్థిక సహాయాన్ని అందించాలి

## సైనికుల సహాయార్థం సిక్కుల ఆర్థిక సహాయం : మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్, మే 5(నినాదం న్యూస్):**
ఏప్రిల్ 22న కశ్మీర్లోని పహల్గామ్ లో ఉగ్రవా దులు పర్యాటకులపై జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో భారత దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి అనంతరం భారత ప్రభుత్వం. పాకిస్తాన్ పై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ హోటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ, కరీంనగర్ నగరంలో ఉన్న సిక్కు కమ్యూనిటీ తరపున తమ వంతు కృషిగా ప్రతి ఇంటి నుంచి ఆర్థిక సహాయాన్ని అందించమని అన్నారు.ఈ దాడి పై సర్దార్ రవీందర్ సింగ్ ఆగ్రహంగా స్పందించారు. పర్యాటకుల్ని ఉగ్రవా దులు కాల్చి చంపడాన్ని ఆయన అమానవీయ చర్యగా ఖండించారు. ఈ దాడి సమాజానికి, దేశానికి సవాలుగా ఉన్నప్పటికీ, ఉగ్రవాదుల హత్యా మానవత్వాన్ని చీల్చివేయడమేనని చెప్పారు. మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ



భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే, రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తు న్నారు.సైనికుల సహాయర్థం సిక్కు సోదరుల తరుపున 13,013రూపాయలు జిల్లా కలెక్టర్ కు అందించారు.

ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే, సాధువులు జీవన భూమిపై పోరాడుతు న్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి అని పేర్కొన్నారు. దేశంలో ఉన్న 140కోట్ల మంది జనులకు మన భారతమాత కన్నా తల్లి రుణం తీర్చుకునే భాగ్యం కలిగిందని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు తమ వంతు కృషిగా సహాయంగా ఒక్క రోజు వేతనాన్ని , ప్రతి ఇంటి నుంచి దేశం కోసం మన తల్లికోసం ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. మనం చేసే ఈ చిన్న ప్రయత్నం తరాలు గుర్తుండి పోయేలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గురద్వారార్ ప్రబంధు కమిటీ సభ్యులు, సర్దార్ బిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి ప్రియదర్శిని మృతి బాధాకరం...

## జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**జమ్మికుంట, మే 5 (నినాదం న్యూస్):**
తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎం.జి. ప్రియదర్శిని మృతి పట్ల జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం వాసు వడ్లూరి మాట్లాడుతూ గతంలో



సుదీర్ఘ కాలం పాటు కరీంనగర్ జిల్లా జడ్జిగా పనిచేశారని వారి సేవలు న్యాయవ్యవస్థలో చిరస్మరణీయమని కొనియాడారు. వారి మృతికి సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# నేల ఉసిరి ఔషధాల సిరి

మొక్క గురించి మీకు తెలుసా..? ఇది అందించే లాభాలు అమోఘం..!

ఉసిరికాయలు అంటే చాలా మందికి ఇష్టమే. వీటిని చాలా మంది నేరుగా అలాగే తింటుంటారు. ఉసిరికాయలతో పచ్చడి పెట్టుకుంటారు. పులిహోర వంటివి చేస్తుంటారు. అయితే ఆయుర్వేదంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంది. కానీ మీకు తెలుసా..? నేల ఉసిరి అనే మరో మొక్క కూడా ఉంది. దీని ఆకులు, కాయలు అచ్చం ఉసిరిలాగే ఉంటాయి. ఈ మొక్క ఆకులను ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తారు. వీటితో పలు ఔషధాలను తయారు చేస్తారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి ఈ ఆకులకు ఉంటుంది. ఈ ఆకులను పలు రకాలుగా ఉపయోగించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

**నోరు, నాలుక పగలడం..**

చాలా మందికి తరచూ నోరు, నాలుక, పెదవులు పగులుతుంటాయి. సీజన్లతో సంబంధం లేకుండా కొందరిని ఈ సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. దీంతో చిన్నగా కారం తగిలినా చాలు నోరంతా మంటగా కూడా ఉంటుంది. అయితే ఈ సమస్యల నుంచి బయట పడేందుకు నేల ఉసిరి ఆకులు ఎంతగానో పనిచేస్తాయి. ఈ ఆకులను కొన్ని తీసుకుని మెత్తగా నూరి ఆ మిశ్రమాన్ని నీటిలో వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను వడకట్టి నోట్లో పోసుకుని పుక్కిలించాలి. ఇలా రెండు మూడు రోజుల పాటు చేస్తే నోట్లో ఉండే పుండ్లు తగ్గుతాయి. నాలుక పగలడం తగ్గుతుంది. నేల ఉసిరి ఆకులతో కషాయం కాచి తాగుతుంటే దగ్గు, ఆయాసం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా తగ్గుతాయి. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది.

**లివర్ ఆరోగ్యానికి..**

నేల ఉసిరి ఆకుల చూర్ణాన్ని లేదా రసాన్ని రోజూ ఉదయం, సాయంత్రం తీసుకుంటుంటే కామెర్ల నుంచి బయట పడవచ్చు. కామెర్లను తగ్గించి లివర్‌ను ఆరోగ్యంగా ఉంచడంలో ఈ ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల వల్ల లివర్ లో ఉండే కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ నుంచి విముక్తి పొందవచ్చు. నేల ఉసిరి ఆకులను నేరుగా కూడా తినవచ్చు. అలా తింటే అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆకలి పెరుగుతుంది. నోటికి రుచి తెలుస్తుంది. నేల ఉసిరి ఆకుల రసంలో కాస్త చక్కెర కలిపి తీసుకుంటే ఎక్కిళ్లు తగ్గుతాయి. నేల ఉసిరి ఆకులను, వేర్లను దంచి తింటుంటే మూత్రం సాఫీగా వస్తుంది. రుతుస్రావం మరీ అధికంగా అయ్యే మహిళలు నేల ఉసిరి ఆకుల చూర్ణాన్ని బియ్యం కడిగిన నీటిలో కలిపి తాగుతుండాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు.

**జ్వరం తగ్గేందుకు..**

నేల ఉసిరి మొక్కలోని అన్ని భాగాలు ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్ ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఈ ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. జ్వరం ఉన్న వారు ఈ ఆకులతో కషాయం కాచి తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. అన్ని రకాల చర్మ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లకు కూడా ఈ ఆకులు పనిచేస్తాయి. నేల ఉసిరి ఆకుల రసాన్ని రోజూ సేవిస్తుంటే కిడ్నీల్లోని రాళ్లు కరిగిపోతాయి. నేల ఉసిరి ఆకులు మన శరీరానికి చలువ చేస్తాయి. వేసవిలో ఈ ఆకులను నీటిలో వేసి రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగాలి. ఇలా చేస్తుంటే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండలో తిరిగినా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఇలా నేల ఉసిరి మొక్క మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. కనుక ఈ మొక్క మీకు ఎక్కడైనా కనిపిస్తే విడిచిపెట్టకుండా ఇంటికి తెచ్చుకోండి.

# వాటర్ యాపిల్

## ఆశ్చర్యపరిచే ఆరోగ్య ప్రయోజనాలు

***వాటర్ యాపిల్.. దీన్నే రోజ్ యాపిల్ లేదా వ్యాక్స్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇవి కేవలం విదేశాల నుంచి మాత్రమే దిగుమతి అ య్యేవి. కానీ ఇప్పుడు మన దగ్గర కూడా ఈ పండ్లను పండిస్తున్నారు. వాటర్ యాపిల్ పేరుకు తగినట్లుగానే 90 శాతం మేర నీటిని కలిగి ఉం టుంది. ఇవి పండన ప్పుడు ఆకుపచ్చగా, బాగా పండినవి పింక్ రంగులో ఉంటాయి. ఈ పండ్లు కాస్త చప్పగా ఉంటాయి. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. వాట ర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరానికి నీరు లభిం చడమే కాదు, అనేక రకాల విటమిన్లు, మినర ల్స్‌ను కూడా పొందవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనా లను అందిస్తాయి. వాటర్ యాపి ల్స్‌ను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతు ల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడ కుండా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది.***



**జీర్ణ వ్యవస్థకు..**

వాటర్ యాపిల్‌లో విటమిన్లు సి, ఎ, ఇ, బి1, బి2, బి3 సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ కూడా అధికంగా లభిస్తాయి. వాటర్ యాపిల్స్‌లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్ల రక్త కణాలు పెరిగేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వాటర్ యాపిల్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దక◌ాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ప్రీ బయోటిక్ ఆహారంగా ఈ పండ్లు పనిచేస్తాయి. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఆహారం కూడా సులభంగా కదులుతుంది. అలాగే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

డయాబెటిస్ ఉన్నవారికి వాటర్ యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి.వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కె ర స్థాయిలు అంత త్వరగా పెరగవు. ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు తరచూ వాటర్ యాపిల్స్‌ను తింటే ఫలితం ఉంటుంది. అలాగే వాటర్ యాపిల్స్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కొవ్వు ఉండదు. సోడియం కూడా ఉండదు. ఫైబర్, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే నియాసిన్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించేందుకు పనిచేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్ రాకుండా..**

వాటర్ యాపిల్స్ లో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మానికి సూర్య కిరణాల వల్ల జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కాలుష్య కారకాలు, ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మానికి కలిగే హాని తగ్గుతుంది. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల ప్రారంభ దశలో ఉండే క్యాన్సర్‌ను సులభంగా తగ్గించవచ్చని పరిశోధకులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇలా వాటర్ యాపిల్స్‌ను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# తులసి ఆకులతో కషాయం



సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**తయారీ ఇలా..**

నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

**రోగ నిరోధక శక్తికి..**

తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్న వారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

# మార్కెట్

## ఉద్రిక్తతలు కొనసాగితే భారత్ కంటే పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తలు ఇలాగే కొనసాగితే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఉద్రిక్తతలవల్ల భారత్‌తో పోల్చుకంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుందని తెలిపింది. ఉద్రిక్తల కారణంగా పాకిస్థాన్ వృద్ధిరేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు లాంటివి తలెత్తుతాయని మూడీస్ పేర్కొంది. పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమైపోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరించింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా పాకిస్థాన్ ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. అదేవిధంగా భారత ఆర్థికవ్యవస్థ బలంగానే ఉంటుందని, స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని మూడీస్ తెలిపింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటాయంది. ప్రస్తుత ప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతి స్వల్పంగానే ఉంటుందని పేర్కొంది. భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంటాయని అనుకోబోమని, ఎందుకంటే భారత్‌కు పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువని, భారత్ మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5 శాతం మాత్రమేనని మూడీస్ వెల్లడించింది. 'ఇక మా జియోపొలిటికల్ అంచనా ప్రకారం భారత్–పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండవచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడవచ్చు. ఇరుదేశాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలానే జరుగుతోంది. అంతేకానీ విస్తృతస్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు' అని మూడీస్ రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది.

## పే స్లిప్ లేకుండా క్రెడిట్ కార్డ్

మానవ జీవితంలో ఆర్థిక వ్యవస్థ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ పరిస్థితిలో ఒక వ్యక్తి ఎప్పుడైనా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో ఆ వ్యక్తి ముందుగానే ఏదైనా పొదుపు లేదా పెట్టుబడులు పెట్టి ఉంటే అది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి మీరు డబ్బు అప్పుగా తీసుకోవలసి వస్తుంది. దీని వలన బంధువులు, స్నేహితుల నుండి అప్పు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. కొంతమంది అధిక వడ్డీ రేట్లతో రుణాలు తీసుకొని ఇబ్బందుల్లో పడతారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకులు ప్రజల ఉపయోగం కోసం క్రెడిట్ కార్డులను జారీ చేస్తాయి. ఈ క్రెడిట్ కార్డులతో ప్రజలు తమ అవసరాలను తీర్చుకుని, నెలవారీ వాయిదాలలో ఆ మొత్తాన్ని చెల్లించవచ్చు. ఇది చాలా మందికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బ్యాంకు ఖాతా ఉన్న ఎవరైనా క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ మీకు 18 సంవత్సరాలు నిండి ఉండాలి. దీని ప్రకారం కళాశాల విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలతో సహా ఎవరైనా క్రెడిట్ కార్డులను పొందవచ్చు. అయితే, బ్యాంకులు క్రెడిట్ కార్డులను జారీ చేయడానికి కొన్ని నియమాలను పాటిస్తాయి. అంటే, క్రెడిట్ కార్డు అందుకునే వ్యక్తి నెలవారీ జీతం ఆధారంగా క్రెడిట్ కార్డు మొత్తాన్ని నిర్ణయిస్తారు. వారికి పే స్లిప్పులు ఇవ్వరు. ఈ పరిస్థితిలో పే స్లిప్ లేకుండా క్రెడిట్ కార్డు ఎలా పొందాలో తెలుసుకుందాం.





## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ రంగంలో తప్పా మిగతా అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,661.62 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. చివరి వరకు అదే జోరును కొనసాగించాయి. ఈ క్రమంలో ఇంట్రాడేలో సెన్సెక్స్ 80,657.71 పాయింట్ల కనిష్ఠానికి చేరగా.. అత్యధికంగా 81,049.03 పాయింట్లకు పెరిగింది. చివరకు 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 114.45 పాయింట్లు పెరిగి..

24,461.15 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2462 షేర్లు లాభాలను నమోదు చేశాయి. మరో 1404 షేర్లు పతనం కాగా.. 171 షేర్లు మారలేదు. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒక శాతం కంటే ఎక్కువ పెరిగాయి. బ్యాంకింగ్ మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ఆటో, పవర్, ఎనర్జీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్, గ్యాస్ ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం అత్యధికంగా లాభపడ్డాయి. కొటక్ మహీంద్రా బ్యాంక్, ఓఎన్‌జీసీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ నష్టపోయాయి.

# మే నెలలో కార్ల పండగ..

నూతనంగా విడుదలయ్యే కార్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మే నెలలో వారి నిరీక్షణకు తెరపడనుంది. వోక్స్ వ్యాగన్, కియా, ఎంజీతో సహా పలు ప్రధాన వాహన తయారీ సంస్థలు తమ తాజా మోడళ్లను మార్కెట్ లోకి విడుదల చేయనున్నాయి. వాటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. కియా క్లావిస్.... కియా క్లావిస్ కారు మే 8వ తేదీన విడుదల కానుంది. ఆ కంపెనీకి చెందిన కారెన్స్ కారు ఆధారంగా దీన్ని రూపొందించారు. ఆకట్టుకునే బాహ్య డిజైన్, నూతన ఇంటీరియర్ తో పాటు భద్రతకు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. మూడు ప్యాడ్ ఎల్ఈడీ హెడ్ లైట్లు, డేటైమ్ రన్నింగ్ లైట్లు, నిటారుగా ఉండే ఫ్రంట్ ఫేసియా, అల్లాయ్ వీల్స్, ముందు వెనుక బంపర్లు చాలా బాగున్నాయి. కారెన్స్ కారకు పూర్తిగా భిన్నమైన లుక్ ను తీసుకువచ్చారు. ఇంటీరియల్ డిజైన్ గురించి వివరాలు అందుబాటులో లేవు. పనోరమిక్ సన్ రూఫ్, డ్యూయల్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వెంటిలేటెడ్ సీట్లు, ప్రీమియం ఆడియో సిస్టమ్, వైర్ లెస్ చార్జర్, యాంబియంట్ లైటింగ్, 360 డిగ్రీ కెమెరా అదనపు ప్రత్యేకతలు. 1.5 లీటర్ టర్బో డీజిల్, 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోలు, 1.5 లీటర్ టర్బో పెట్రోలు ఇంజిన్ల ఎంపికల్లో అందుబాటులో ఉంది. ఎంజీ విండ్సర్.... ఎంజీ విండ్సర్ ఎలక్ట్రిక్ కారును మే నెలలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. దీనిలో 50 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జింగ్ పై సుమారు 460 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. మోటారు మాత్రం ప్రస్తుత వెర్షన్ మాదిరిగానే ఉండనుంది. అనేక అదనపు ఫీచర్లను కూడా తీసుకువచ్చారు. వాటిలో టెయిల్ గేట్ పై అడాస్ బ్యాడ్జీ, ముందు విండ్ షీల్డ్ పై రాడారా మాడ్యూల్, లేన్ కీప్ అసిస్ట్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే విండ్సర్ ఈవీ 38 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంది. పూర్తి స్థాయి సింగిల్ చార్జింగ్ పై సుమారు 332 కిలోమీటర్ల రేంజ్ ఇస్తోంది. వోక్స్ వ్యాగన్ గోల్ఫ్ జీటీఐ... జర్మన్ తయారీ సంస్థ అయిన వోక్స్ వ్యాగన్ నుంచి గోల్ఫ్ జీటీఐ కారు మే నెలలో విడుదల కానుంది. దేశంలోని ప్రధాన నగరాల్లో కారు బుక్కింగ్ లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ కారు నాలుగు ఆకట్టుకునే రంగుల్లో అందుబాటులోకి రానుంది. దీనిలోని 2 లీటర్ల టర్బో పెట్రోలు ఇంజిన్ నుంచి 265 పీఎస్ శక్తి, 370 ఎన్ ఎం టార్కు విడుదలవుతుంది. కేవలం 5.9 సెకన్ల లో సున్నా నుంచి వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. 7 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ గేర్ బాక్స్ కు జత చేశారు. టాటా ఆల్ట్రోజ్ ఫేస్ లిఫ్ట్... నవీకరించిన టాటా ఆల్ట్రోజ్ 2025 కారును మే నెలలో విడుదల చేయనున్నారు. 2020లో విడుదలైన కారుకు ఇది ఫేస్ లిఫ్ట్ అని చెప్పవచ్చు. ఈ ప్రీమియం హచ్ బ్యాక్ కారు అమ్మకాలు కొన్నేళ్లుగా జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫేస్ లిఫ్ట్ ను అదిరే లుక్ తో తీసుకువచ్చారు. ఆధునిక హెడ్ ల్యాంపులు, ఫ్లష్ టైప్ డోర్ హ్యాండిళ్లు, కొత్త 3 డీ స్టైల్ రేడియేటర్ గ్రిల్, టెయిల్ ల్యాంపులు బాగున్నాయి. లోపల టాటా లోగోతో రెండు స్పోక్ స్టీరింగ్ వీల్, కొత్త ఇంటర్ ఫేస్ తో కూడిన టచ్ స్క్రీన్, డాష్ బోర్డు, ఏసీ నియంత్రణ, సెంటర్ కన్సోల్ ఆకర్షణీయంగా ఉన్నాయి. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోలు, 1.2 లీటర్ టర్బో పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ల ఎంపికతో పాటు, ట్విన్ సిలిండర్ లేఅవుట్ తో సీఎన్జీ వేరియంట్ అందుబాటులోకి రానుంది. ట్రాన్స్ మిషన్ ఎంపికలలో వేరియంట్ ను బట్టి 5 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ డీసీటీ ఉంటాయి.



## సేల్స్‌లో మారుతీ కారు నయా రికార్డు

యూజ్డ్ కార్లపై ఇటీవల విడుదలైన నివేదిక ప్రకారం మారుతీ కంపెనీ ఒకే రోజులో 800కి పైగా బాలెనో కార్లను డెలివరీ చేసింది. కొనుగోలుదారులకు అగ్ర ఎంపికలలో మారుతి సుజుకి బాలెనో ఉంది. ఇది హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, రెనాల్ట్ క్విడ్‌లతో పాటు డిమాండ్‌లో అగ్రస్థానంలో ఉంది . బెంగళూరు, ముంబై, పూణే, ఢిల్లీ ఎన్‌సీఆర్ వంటి నగరాల్లోని కొనుగోలుదారులు అక్షయ తృతియ సందర్భంగా భారీగా కార్లను కొనుగోలు చేశారని నివేదికలో వెల్లడించారు. ఆ రోజు అహ్మదాబాద్, చెన్నై కూడా ఈ రోజు రికార్డు స్థాయిలో అమ్మకాలకు దోహదపడ్డాయి. యూజ్డ్ కార్ల విభాగంలో బాలెనో ప్రేక్షకుల అభిమాన కారుగా నిలిచింది. ప్రీ-ఓన్డ్ విభాగంలో మారుతి సుజుకి ఆధిపత్యాన్ని బలోపేతం చేసింది. వాస్తవానికి గత నెలలో మొత్తం డెలివరీలలో మారుతి, హ్యుందాయ్, హోండా కలిసి 63 శాతం వాటాను సొంతం చేసుకున్నాయి. అలాగే చాలా మంది యూజ్డ్ కార్ల కొనుగోలుదారులకు పెట్రోల్ ఎంపిక ఇంధనంగా కొనసాగుతోంది. డెలివరీ చేసిన వాహనాల్లో 85 శాతానికి పైగా ఈ కార్లే ఉన్నాయి. స్టైల్ విషయానికి వస్తే తెలుపు, గ్రే, ఎరుపు రంగులను వినియోగదారులు అమితంగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంటున్నారు. అమ్మకాల్లో ఇవి దాదాపు 60 శాతానికి పైగా ఉన్నాయి. ఫైనాన్సింగ్, ఎక్స్ఛేంజ్ స్కీమ్స్ వల్ల కూడా యూజ్డ్ కార్లకు డిమాండ్ పొందుతున్నాయి. లోన్-బ్యాక్డ్ కొనుగోళ్లలో 28 శాతం పెరుగుదల ఉంది. 500 కంటే ఎక్కువ మంది కస్టమర్లు తమ పాత వాహనాలను మార్చుకోవడానికి ఎంచుకున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.



# ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం..

• సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్‌కుమార్



**సుల్తానాబాద్, మే 05(నినాదం న్యూస్):** వివిధ ప్రాంతాలనుండి వచ్చే ప్రయాణికుల దాహా ర్తిని తీర్చేందుకే చలివేంద్రం దోహదపడుతుంది అ ని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ పేర్కొన్నా రు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లో ని బస్టాండ్ వద్ద పరిణీత వాటర్ ప్లాంట్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వేసవి కాలం ముదురుతున్న ఎండలతో ప్రయాణికుల దాహార్తి ని తీర్చేందుకు ఈ చలివేంద్రం దోహద పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ యజమాని నారగోని శ్రీనివాస్ గౌడ్, బైరగోని ప్రభా కర్ గౌడ్, మేడి శ్రీధర్ గౌడ్, రమేష్, సది తదితరు లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

• ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఐలయ్య



**మంథని టౌన్ మే 05 (నినాదం న్యూస్):** అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటె సమ్మెకు సిద్ధంగా ఉన్నట్లు ఆర్టీసి జెఏసి ఛైర్మన్ ఐలయ్య, కన్వీనర్ కెకె రెడ్డిలు పేర్కొన్నారు. ఆర్టీసి జెఏసి పిలుపు మేరకు సోమవారం మంథని బస్ డిపో సమీపంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి సిద్ధం సిద్ధం సమ్మెకు సిద్ధం అంటు నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఆర్టీసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2021 పిఆర్సిని వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంలో జాప్యం చేస్తుందన్నారు. యాజమాన్యం కార్మికులను రెగ్యులరైజ్ చేయకుండ తక్కువ వేతనాలతో పని చేపించుకుంటూ కాలయాపన చేయడం తగదన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ నెల 6 వరకు తమ డిమాండ్ల పరిష్కారం కాకుంటే 7 ఉదయం నుండి సమ్మెలోకి దిగడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఏసి కో ఛైర్మన్ ఎడ్ల రమేష్, కో కన్వీనర్లు ఎస్ సదయ్య, కృష్ణ, జనార్దన్, ఖుతుబుద్దీన్, ఎం పోచయ్య, జేడి నాయక్, ఇంతియాజ్, ఎం ప్రభాకర్, కోశాధికారి, మీడియా కన్వీనర్ ఎండి మునీర్, ప్రచార కార్యదర్శులు కె రాజు, విజేందర్, ఎన్ రాజయ్య, బి గోపాల్, పి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ హీరో.. ఎస్సై ఉపేందర్

• సీఎం చేతుల మీదుగా అవార్డు

• శభాష్ ఎస్సై అంటూ ప్రశంసలు



**మంచిర్యాల ప్రతినిధి, మే 5 (నినాదం న్యూస్):** ఓ నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకోవడానికి కాలువలోకి దూకి పారిపోతుండగా ఎస్సై ఉపేందర్ తన ప్రాణాన్ని లెక్కచేయకుండా నిందితుడిని పట్టుకున్నాడు. అతని ధైర్య సాహసాలు మెచ్చుకొని పోలీస్ శాఖ రియల్ హీరో అవార్డును సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం నస్పూర్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా నస్పూర్ ఎస్సైగా భాద్యతలు చేపట్టిన 2వ రోజున అవార్డు తీసుకోవడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ జీ అవార్డులు 2025 అందజేశారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచిర్యాల జిల్లా నస్పూర్ ఎస్సై ఉపేందర్ కు తెలంగాణ పోలీస్ రియల్ హీరో అవార్డును అందజేశారు. ప్రాణాలను పణంగా పెట్టి నేరస్థుడిని పట్టుకోవడంలో ఆయన చేసిన సేవలకు గాను ఎస్ఐకి ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. గతంలో ఉపేందర్ టాస్క్ ఫోర్స్ లో ఎస్ ఐగా పనిచేస్తున్న సమయంలో%ఔ% గంజాయి కేసులో నిందితుడు ఎస్ ఆర్ ఎస్ పి కాలువలోకి దూకి పారిపోయాడు. ఎస్ఐ తన ప్రాణాలను పణంగా పెట్టి కాలువలోకి దూకి నిందితుడిని పట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో ఉపేందర్ ధైర్యసాహసాలకు గాను పోలీస్ రియల్ హీరో అవార్డు లభించింది. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టిన ఎస్ఐని డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి పోలీసు అధికారుల వల్లే తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యుత్తమ పోలీసులుగా నిలిచారని అన్నారు.

# రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే5(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనీ గుడ్లబోరి రైతు వేదికలో సోమవారం రైతుల వివరాలు నమోదు కార్యక్రమం ఏఈఓ అంజన్న ప్రారంభించారు. పీఎం కిసాన్ పథకం డబ్బులు వచ్చే రైతులందరూ రైతు రిజిస్ట్రీ కార్యక్రమం లో వారి వివరాలు నమోదు చేసు చేసుకోవాలని ఏఈఓ అంజన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రైతు సంక్షేమ పథకాలు ఇక మీదట రైతు గుర్తింపు కార్డుల ద్వారానే ఇచ్చే అవకాశం ఉన్నందున గ్రామ శివారు లో గల రైతులందరు తమ వివరాలు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ రైతు వివరాల నమోదు కార్యక్రమం ఈ నెల 31 తారీకు వరకు ఉంటుందని వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కు అనుసంధానం అయినా సెల్ ఫోన్ నెంబర్ లు తీసుకురావాలని ఏఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి చౌదరి అంజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల బార్ అసోసియేషన్ సంతాపం...



**దమ్మపేట, మే 5(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని స్థానిక కోర్టు నందు సోమవారం హైకోర్టు జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ఆకస్మికంగా మరణానికి చింతిస్తూ దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు మరియు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, గొంది మురళిమోహన్, ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, తామ బాలరాజు, నల్లపు ఉదయ్, గొంది సంధ్యారాణి, తిరుణతి సంజయ్, జెవి నరేంద్ర మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటుకు ధీటుగా ప్రభుత్వ బోధన

**మంచిర్యాల ప్రతినిధి, మే 5(నినాదం న్యూస్):** రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ ఫలితాలలో మైనార్టీ సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలిపారు.



మంచిర్యాల బాలికల జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎ. లిఖిత, షేక్ సీద్రాకొహిన్, ద్వితీయ సంవత్సరంలో బి. సాత్విక, ఎండి. అజార్ఫో, బెల్లంపల్లి బాలికల జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మహెక్ నజ్ను, ద్వితీయ సంవత్సరంలో జునైర సాబా, నిదాఫిర్దోస్, చెన్నూర్ బాలుర జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో ఎన్.అభిరామ్, ఓ.సిద్ధు, ద్వితీయ సంవత్సరంలో బి. వరుణ్ తేజ, ఎండి. అమన్ లు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.

ఎస్.ఎస్.సి.లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని బెల్లంపల్లి బాలికల పాఠశాల నుండి డి. అక్షయ, సుహైర్య, మంచిర్యాల బాలికల పాఠశాల నుండి ఆర్.వైష్ణవి, డి. రిషిత, ఎస్.వైశాలి, చెన్నూర్ బాలుర పాఠశాల నుండి ఎండి. సమీర్, ఎండి. ఫిరోజ్, ఎస్.రాంసూరి లు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. విద్యా రంగంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు.

# ఆరోగ్యం బాగుకోసం నడక శ్రేయస్కరం

• మెగా హెల్త్ క్యాంపులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్

**మంథని మే 5 (నినాదం న్యూస్):** ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పులు, తగ్గుతున్న శారీరక శ్రమ, ఆహార అలవాట్లు అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయని, ప్రతీ రోజు కనీసం అరగంట నడక ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారంమని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. సోమవారం వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఆరోగ్యం పట్ల మరింత చైతన్యం పెరిగిందని, నడక, యోగా, వ్యాయామంపై అత్యధికులు ఆసక్తి చూపుతున్నారని క్రమం తప్పకుండా రోజూ నడిస్తే మధు మేహం వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. అలాగే మధుమేహ ఉన్నా సరే గ్లూకోజు అదుపులో ఉంటుందని, అధిక రక్తపోటు, గుండె, క్యాన్సర్ సమస్యలు తదితర ముప్పును తగ్గిస్తుందని, శరీర బరువును నియం త్రిస్తుందని, మానసిక ఒత్తిడి, నిద్రలేమిని అధిగమించవచ్చునని, జీవ క్రియలను మెరుగుపర్చుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... వాకర్స్,



జర్నలిస్టులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమరోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి గంధం ఆంజనేయులు, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు,గెజిటెడ్ అధికారుల సంఘం సంస్కృతిక కార్యదర్శి రావుల తిరుమల్, సహాయ కార్యదర్శి తాటి సమయ్య గౌడ్, కోశాధికారి సిలివేరి సతీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి, బర్ల సంపత్, బాసాని సాగర్, రాజిరెడ్డి హరిష్,దాసరి రాజేశం, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సమర్పించి.. ఆవేదన వినిపించి

**మంచిర్యాల ప్రతినిధి, మే 5(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండల కేంద్రానికి సందనవేని అజయ్ మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తుండని, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన కునరపు చంద్రమొగిలి తనకు గ్రామ శివారులో ఉన్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత కూరగాయల మార్కెట్లోని షట్టర్ల లబ్దిదారులు తాము వ్యాపారం చేసుకునే స్థలాన్ని అప్పగించినప్పుడు తమకు షట్టర్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు వ్యాపారము చేసుకునే వరుసలో రూములు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ఎగ్గె ప్రవీణ్ గ్రామ శివారులో తమకు చెందిన భూమిని బంధువులు తమకు తెలియకుండా విక్రయించారని, ఈ లావాదేవీని రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన చిందం



లలిత తాను మీ–సేవ ఏర్పాటుకు అర్హత కలిగి ఉన్నానని, అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సి.పి.ఐ.(ఎం) న్యూడెమొక్రసీ ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల చెరువుకు సంబంధించి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్లను నిర్ణయించి చెరువు కబ్జా కాకుండా కాపాడాలని కోరారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన రామగిరి అరుణ తాను గత సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో నివసిస్తున్నానని, తన భర్త మరణించారని, నిరుపేద అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం..

• పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు

• జాడి రాజేందర్, చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి

**చెన్నూరు మే 5 (నినాదం న్యూస్):** చెన్నూరు పట్టణంలో యువ నాయకుల సహకారంతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో రాజేందర్ నానమ్మ, తాతయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ చుట్టు పక్కల గ్రామాల నుండి వస్తున్న ప్రజల దాహార్థిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని, తోటి మిత్రులు, కాంగ్రెస్



సీనియర్ నాయకుల సహకారంతో చలివేంద్రం నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు రాజేందర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టణ,మండల యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులు అరెస్ట్

**ఆళ్లపల్లి/గుండాల మే 5నినాదం న్యూస్ :** గుండాల పోలీస్ స్టేషన్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డిఎస్ పి చంద్రబాను పాల్గొని మాట్లాడుతూ.గుండాల ఎస్సై సైదా రహూఫ్ తమ సిబ్బందితో కలిసి సోమవారం పెట్రోలింగ్ కు వెళు తుండగా తురుబాక గ్రామం వద్ద రోడ్డుపై ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగడంతో వారిని పట్టుకొని విచారించగా.వారిని పాయం రాజేందర్ ఆళ్లపల్లి మండలం నడిమిగూడెం గ్రామం, కల్తీ పాపయ్య (అలియాస్ సర్పంచ్),గుండాల మండలం ఘణపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించామని తెలిపారు.వీరు ఇద్దరు గతంలో ప్రజా ప్రతిఘటన దళంలో పనిచేశారని తెలిపారు.కల్తీ పాపయ్య 2010 సంవత్సరంలో హత్యా ప్రయత్నం కేసులో అరెస్ట్ అయ్యి జైలుకి వెళ్లి వచ్చాడని.పాయం రాజేందర్ గతంలో ప్రజా ప్రతిఘటన దళంలో పని చేసి ఆళ్లపల్లి పోలీస్ ఎదుట లొంగిపోయాడని. ప్రస్తుతం వీరిద్దరూ జల్సాలకు అలవాటుపడి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మావోయిస్టు పార్టీ పేరు చెప్పి గుండాల,ఆళ్లపల్లి మండలాల వ్యాపారస్తులను గత రెండు,మూడు నెలల నుండి ఫోన్లు చేసి పార్టీ ఫండ్ కోసం డబ్బులు కావాలని బెదిరిస్తున్నారని తెలిపారు.వీరిద్దరిని గుండాల పోలీస్ లు అరెస్ట్ చేసి,వీరి నుండి 5,000 రూపాయలు, ఒక మొబైల్ ఫోన్



స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.అదేవిధంగా నిషేధిత మావోయిస్టులది కాలం చెల్లిన సిద్దాంతాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టు ఉనికి అనేది లేదని అయన అన్నారు.ఎవరైనా మావోయిస్టుల పేరుతో ఫోన్లు చేసి బెదిరిస్తే ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా పోలీస్ వారికి పిర్యాదు చేయాలని కోరారు.వీరిని పట్టుకోవటం లో కృషి చేసిన గుండాల సిఐ ఎల్ రవీందర్,ఎస్ఐ సైదా రహూఫ్, పిసి వెంకటేశ్వర్లు ను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**కీసర ప్రతినిధి, మే 5, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కీసర మీదుగా ఘట్కేసర్ వైపు నైట్రోజన్ కంటైనర్ వెళ్తుండగా వెనుకల నుంచి అతివేగంగా వచ్చి కారు ఢీకొట్టింది. కారులోని డ్రైవర్ తో సహా ఇద్దరు మృతి చెందారు. కారు వెనక సీట్లో కూర్చున్న ఇద్దరికీ గాయాలయ్యాయి, చికిత్స నిమిత్తం ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





# శోభాయమానంగా సీతా నవమి వేడుకలు



**పెద్దపల్లి, మే05(నినాదం):** నగర విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి ఆధ్వర్యంలో సోమ వారం సీతా నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లోని శ్రీ కోదండ రామాలయం లో సీతా నవమి వేడుకలు మాతృ మూర్తులు శోభాయమానం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాతృ శక్తి జిల్లా ప్రముఖ్ ఠాకూర్ తార భాయ్, నగర ప్రముఖ్ మూల కవిత, శ్రీవాణి రెడ్డి, సుమారు 20 మంది మాతృ మూర్తులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీతక్క, విప్



**ధర్మారం మే 5 (నినాదం న్యూస్):** మండలంలో ఈరోజు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి తో కలిసి వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఈరోజు చేశారు. ముందుగా సి ఆర్ ఆర్ నిధుల కింద మంజూరైన మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో ధర్మారం మండల కేంద్రం లో గల తెలుగువాడ నుండి ఎండపల్లి రోడ్డు వరకు వీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం పోచమ్మ ఒర్రే బొట్ల వన పర్తి లో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిడి వర్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఎమ్మెల్యే విజయ రమణారావు మక్కాన్సింగ్ ఎమ్మెల్యే ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కాడే సూర్యనారాయణ, పత్తిపాక నర్సింగాపూర్ మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, బద్దం గంగారెడ్డి గంధం మహిపాల్ ఓరెమ్ చిరంజీవి, మాజీ ఎంపీపీ కొ డారి హనుమాన్, వివిధ సంఘాల నాయకులు గ్రామ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత




**మంచిర్యాల ప్రతినిధి, మే 5(నినాదం న్యూస్):** పారిశుద్ధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి ఒక్కరు తమ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ శివాజీ పేర్కొన్నారు. సోమవారం నంగునూరు, ముల్కల , మరియు వేంపల్లి చందనాపూర్ గుడిపేట్ గ్రామ పంచాయతీలను సందర్శించి శానిటేషన్, వాటర్ సప్లై , రోడ్స్ మరియు కార్యాలయాలను పరిశీలించడం జరిగింది. శానిటేషన్ తోపాటు నీటి సప్లై గురించి ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి ఇవ్వాలని సూచించారు.

# ఏటిసి సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ ఎంపీ వంశీకృష్ణ



**చెన్నూర్, మే 5 (నినాదం న్యూస్):** పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టీ సీ) ని సందర్శించారు. సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరిపారు. విద్యార్థుల అవసరాలు, సమస్యలు, కేంద్రంలోని ప్రత్యేకతలను ఎంపీ సమీక్షించారు. టెక్నికల్ శిక్షణ, ఉపకరణాల అందుబాటుపై అధికారులు ఇచ్చిన వివరాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ఏ టీ సీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతాయని తెలిపారు ఈ సందర్భనలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల అండతో 'రియల్' దౌర్జన్యం



- శంసీగూడలో అర్ధరాత్రి రియల్ గుండాల దౌర్జన్యం
- ఇంట్లో జనం ఉండగానే నిర్ధాక్షణ్యంగా కూల్చివేతలు
- పలువురికి గాయాలు.. పోలీసులకు బాధితుల ఫిర్యాదు
- 'సివిల్' తగాదాలో పోలీసుల పంచాయితీ..!

**కూకట్‌పల్లి, మే 5 (నినాదం న్యూస్) :** కూకట్ పల్లి మండలం ఎల్లమ్మబండ సర్వే నెంబర్ 57 భూములపై అక్రమార్కుల దండయాత్ర కొనసాగుతూనే ఉంది. పేదల ఇళ్లను ఖాళీ చేయించి, అక్కడి భూములను ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్న కొందరు అక్రమార్కులు కోర్ట్ ఆదేశాలను ధిక్కరిస్తూ కొందరు అర్ధరాత్రి జేసీబీలను పెట్టి జనాలు ఇండ్లలో ఉండగానే వాటిని కూల్చి వేస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. మరోవైపు సివిల్ వివాదాల్లో తలదూర్చవద్దని చట్టం చెబుతున్నా పోలీసులు మాత్రం కబ్జాదారులకు కొమ్ముకాస్తూ వారికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధిలోని శంశీగూడలో భూమి సంబంధిత వివాదంలో పోలీసులు చట్టబద్ధ హద్దులు దాటి వ్యవహరించారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముప్పై ఏళ్లుగా ఎల్లమ్మ బండ ఫోర్త్ ఎస్టేట్ కాలనీలో కరెంటు, వాటర్ బిల్లు ఇంటి పన్ను వంటి మౌలిక వసతులతో బాధితులు నివాసం ఉంటున్నారు. అయితే ఈ భూములు లాక్కునేందుకు కొందరు కబ్జారాయుళ్లు బాలానగర్ జోన్ పోలీసు ఉన్నతాధికారుల మద్దతుతో తమ ఇండ్లను జెసిబిలతో కూల్చి వేస్తున్నారని, కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా నిర్బంధంగా ఖాళీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. పదేపదే ఇళ్లపై కొచ్చి దౌర్జన్యానికి పాల్పడుతున్నా రన్నారు. వారం రోజులు గడవకముందే మళ్లీ ఆదివారం అర్ధరాత్రి సమయంలో జెసిబిలతో కూల్చివేతలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ పోలీసుల ప్రోత్సాహంతో ఇదంతా జరుగుతుందని వారు బలంగా ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో నిద్రిస్తున్న సమయంలో పోలీసుల అండదండలతోనే గూండాలు జెసిబిలతో ఇండ్లను కూల్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తమను బెదిరించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి వంటి కేసులు బనాయించి, కోర్టులో స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా పోలీసు అధికారాన్ని వ్యక్తిగత స్వార్థాలకు వాడుకుంటున్నారని వారు ఆరోపించారు. కోర్టు ఆదేశాల అమలుకు పోలీసుల సహాయం కోరినా, వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి పలుమార్లు ఇండ్లను కూల్చడానికి సహకరించినట్లు ఆరోపిస్తున్నారు. సివిల్ తగదాల్లో పోలీసులు జోక్యం చేసుకోడమే కాకుండా, కబ్జాదారులకు అండగా ఉంటూ పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ వ్యవహారాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడం, కోర్టు స్టే ఆర్డర్ అమలు చేయకపోవడం, బాధితులపై తప్పుడు కేసులు బనాయించడం, దౌర్జన్యంగా జెసిబి లతో ఇండ్ల కూల్చివేయడం, కోర్టు ఉత్తర్వులు లేకుండా ఖాళీ చేపించడం వంటి అంశాలపై పోలీసు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చట్టపరంగా సదరు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. లేనియెడల పోలీసు వ్యవస్థ పై సామాన్య ప్రజలకున్న నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి తలెత్తుతుందన్నారు. నిజాయితీతో నిష్పక్షపాతకంగా వ్యవహరిస్తారని పేరున్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఈ వ్యవహారంపై తక్షణ దృష్టి సారించాలని. బాధితుల ఆరోపణల నేపథ్యంలో స్పష్టమైన ఆధారాలతో, కోర్టు ఉత్తర్వులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇళ్ల కూల్చివేతలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

- పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు వరిస్తాయి
- రాజకీయంగా నాయకులు అందరూ ఎదగాలి...
- పార్టీకి ద్రోహం చేస్తూ నష్టపరిస్తే సహించేది లేదు..
- డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్



**డోర్నకల్/మరిపెడ మే 05 (నినాదం న్యూస్) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిపి సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.. ముఖ్య అతిథులుగా సమావేశ పరిశీలికులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రవళి రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం అందరూ కష్టపడి పని చేయాలని,అప్పుడే పార్టీ పటిష్టంగా బలంగా తయారవుతుందని మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు అన్నారు..కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో ఏదో ఒక పదవి తప్పనిసరి వరిస్తుందని,గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టంగా,బలంగా తయారు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యూత్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్,గ్రామ పార్టీ,బ్లాక్ కాంగ్రెస్,బూత్ అధ్యక్షులు,ఎస్ టి సెల్,బి సి ఎల్,ఎస్ సి సెల్ విభాగాలలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పదవి వరిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రవళి రెడ్డి అన్నారు..డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడారు..అసెంబ్లీ ఎన్నికల అనంతరమే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో స్థానిక సంస్థల ఆలస్యమయ్యాయని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు.గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పూర్తిగా కాంగ్రెస్ పార్టీలో పదవులను త్వరలో పూర్తి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పదవులు దక్కుతాయన్నారు.పదవి రానివారు ఎవ్వరు కూడా నిరాశ చెందకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలను గెలిపించుకునే విధంగా పార్టీపరంగా ఎవరికి టికెట్ వచ్చినా అందరూ ఏకమై ఒకే తాటిపై వచ్చి గెలుపు కోసం సహకరించాలన్నారు.గ్రామాలలో గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ,ఒకరిపై ఒకరు ద్వేషాలు పెంచుకుంటే పార్టీ తో పాటుగా వ్యక్తిగతంగా కూడా నష్టాలు జరుగుతాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికీ గెలుపు కోసం వెన్నంటే ఉండి పనిచేస్తానని, వ్యక్తిగతంగా అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాధ బాయి,మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి,అఫ్జల్,కాలం రవీందర్ రెడ్డి, అప్సర్,కుడితి నరసింహారెడ్డి,విజయ్ నాయక్,రవి నాయక్,నరేష్ నాయక్,అఖిల్ నాయక్,ఏడు పార్టీల మండల అధ్యక్షులు, మహబూబాబాద్ జిల్లా మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్,తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు, పుట్టినరోజు వేడుకలకు శుభాకాంక్షల వెల్లువలు

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ప్రమీల దంపతుల పెళ్లిరోజు వేడుకలను, ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు..అభిమాన నాయకుడు పుట్టినరోజు,పెళ్లిరోజు శుభాకాంక్షలు లను తెలుపడానికి కార్యకర్తలు ఎంతో ఉత్సాహం చూపించారు.సోషల్ వేదికగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# సరస్వతీ పుష్కరాలు విజయవంతయ్యేలా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహాదేవ్‌పూర్, (నినాదం):** సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులను అధికారులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ఈ నెల 15 నుండి 26 వరకు జరగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. టెంట్ సిటీ, ఫుడ్‌కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించాలని స్పష్టంచేశారు. మంచినీరు, భక్తులు బట్టలు మార్చు గదులు, గోదావరి హారతి పనులు టైంలో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో..
# అధికారులు ఆలస్యం చేయొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి మే 5 (నినాదం న్యూస్):** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణికి వచ్చిన ప్రజల దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అట్టి సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారు లకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అధికారులు జాప్యం చేయొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టైమ్స్ నౌ ఉత్తమ హాస్పిటల్‌గా వెల్‌నెస్ హాస్పిటల్స్ ఎంపిక




**నిజామాబాద్ ప్రతినిధి, మే 5 (నినాదం న్యూస్) :** టైమ్స్ నౌ" ఆధ్వర్యంలో నిర్వహించిన "టైమ్స్ నెట్ వర్క్ ఇండియా హెల్త్ సమ్మిట్ 2025లో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో అత్యాధునిక, బెస్ట్ పేషెంట్ సెంట్రిక్ ఆసుపత్రి గా వెల్ నెస్ హాస్పిటల్స్ ఎంపికై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతులమీదుగా ఎం.డిలు తాళ్ల సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేకానంద రెడ్డి అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ వెల్నెస్ హాస్పిటల్స్ బృందాన్ని అభినందించారని వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ తెలిపారు.త్వరలో నిజామాబాద్‌లో వెల్నెస్ హాస్పిటల్స్ బ్రాంచ్ ప్రారంభం అవ్వబోతుందని ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందిస్తామని బోదు అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

NINADAM CINEMA



### ఊరమాస్ లుక్‌లో సుహాస్..

నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్‌లో వైల్డ్‌గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టుతో రగ్డ్ లుక్‌లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో వస్తున్నట్టు తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డి ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్‌లో కని పిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్‌తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగు తోంది. ఇప్పటివరకు ఈ సినిమా గురించి టాలీవుడ్‌లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అటెన్షన్ మొత్తం తనవైపు మళ్లించు కున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.



## హరిహర వీరమల్లు
## షూటింగ్‌లో పవన్ కళ్యాణ్ బిజీ..

'హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు- ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కర ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.

# శుభం ఓ మంచి మూవీ.. ఆదరించండి



**నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741